# అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِیْ عُمْرِهٖ وَاَمْرِهٖ


بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِیْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ    وَعَلٰی عَبْدِهِ الْمَسِیْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 3

సంచిక 32

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

09 ఆగష్టు 2018, 26 జుల్ ఖాయిదహ్ 1439 హి.ఖ, 09 జహూర్ 1397, హి.శ,


# పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

مَثَلُ الَّذِیْنَ یُنْفِقُوْنَ اَمْوَالَهُمْ فِیْ سَبِیْلِ اللّٰهِ كَمَثَلِ حَبَّةٍ اَنْۢبَتَتْ سَبْعَ سَنَابِلَ فِیْ كُلِّ سُنْۢبُلَةٍ مِّائَةُ حَبَّةٍ ؕ وَاللّٰهُ یُضٰعِفُ لِمَنْ یَّشَآءُ ؕ وَاللّٰهُ وَاسِعٌ عَلِیْمٌ ○

" తమ సంపదను అల్లాహ్‌ను ఆశయము కొరకు వినియోగించు వారికి ఒక ధాన్య బీజముతో పోల్చవచ్చును. ఒక ధాన్య బీజము ఏడు కంకులై, ఒక్కొక్క కంకి నూరు ధాన్యపు గింజలకు కారణమగును. అల్లాహ్ తనకు ప్రీతి పాత్రుడైన వానికి అధికాధికమైన ఫలితమును అందించును. అల్లాహ్ సర్వ వరప్రదాత, సర్వజ్ఞుడు. "

**(బఖ్రహ్ : 262)**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**ఖుర్ఆన్ ఆదేశాలకు పూర్తిగా విరుద్ధముగా నున్న ఏదైన హదీసు ఉన్నచో మీ అశ్రద్ధల వలన మీరట్లు భావించిరేమో అన్వేషించుము. అప్పుడు కూడ ఆ విరుద్ధత దూరము కానిచో అది రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నుండి కాదని భావించి దానిని విడిచి పెట్టుము.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ముస్లింలకు నొసంగబడిన రెండవ మార్గదర్శక సూత్రము సున్నత్. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలను స్వతంగా చేసి చూపిన క్రియలు. ఉదాహరణకు పవిత్ర ఖుర్ఆన్ నుండి ప్రతి రోజు సల్పు ప్రార్థన రకాతులు ఎన్ని అనే విషయం తెలియదు. కాని సున్నత్ వలన విపులముగా తెలియును. సున్నత్ మరియు హదీస్ ఒకటేనని పొరబడరాదు. హదీసులు యాభై, వంద సంవత్సరముల తరువాత సంగ్రహించబడినవి. అట్లుగాకా సున్నత్ పవిత్ర ఖుర్ఆన్‌తోనే ప్రారంభమైనది. ముస్లిములకు గొప్ప మేలు చేసినది. పవిత్ర ఖుర్ఆన్ తరువాత సున్నత్, అల్లాహ్, ప్రవక్త బాధ్యతాయుత కర్తవ్య అంశాలు రెండు. ఒకటి అల్లాహ్ అవతరింపజేసి తమ మాటలు, తమ ఉద్దేశ్యాలు మానవులకు తెలియజెప్పుట. ఇది అల్లాహ్ శాసనా కర్తవ్యము. రెండవది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కర్తవ్యము. అల్లాహ్ మాటలకు కార్యరూపమునిచ్చి మానవులకు వివరించి తెలియజేయుట. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన ఆ మాటలను, చేసిన రూపములో చేసెను. సున్నత్ ద్వారా అనగా అమలు పరిచి జటిల సమస్యలను పరిష్కరించెను. ఈ పరిష్కారము హదీసుల ద్వారా జరిగినదనుట సత్యదూరము. ఎందుకనగా హదీసులు ఆవిర్భవించుటకు ముందే ఇస్లాం భూమిపై స్థాపించబడి ఉండెను. హదీసులు క్రోడీకరించు వరకు మానవులు ప్రార్థనలు సలుపలేదా? విధి దానములు చేయలేదా?. హజ్ చేయలేదా? ధర్మబద్ధము, నిషేధము తెలియకుండెనా?

మూడవ మార్గదర్శక సూత్రము హదీసు. చారిత్రక, నైతిక శాసన అంశాలను స్పష్టముగా వివరించునవి హదీసులు. ఖుర్ఆన్ జ్ఞానమెసంగబడని వారు హదీసులకు ఖుర్ఆన్ కంటేఎక్కువ ప్రాధాన్యతనిచ్చెదరు. యూదులు కూడ తమ హదీసులకిదే స్థానమిచ్చెదరు. కాని మేము హదీసును ఖుర్ఆన్ మరియు సున్నత్‌ను దృవీకరించునదిగా భావింతుము. ఖుర్ఆన్ మాటలు, సున్నత్ రసూలుల్లాహ్ సల్లం కార్యం. హదీసు సున్నత్‌ను బలపర్చును. హదీస్, ఖుర్ఆన్ కంటే అగ్రస్థానము వహించునని భావించుట నవూజుబిల్లాహ్ తప్పు. సున్నత్‌ను బలపర్చు సాక్షి హదీసు ఖుర్ఆన్ కంటే అగ్రస్థానము వహించునది. స్వయముగా ఖుర్ఆన్ గలదు. నిమ్న స్థానము వహించు హదీసు ఖుర్ఆన్ కంటే గొప్ప స్థానము వహించదు, వహించలేదు. మొత్తము కార్యములు ఖుర్ఆన్, సున్నత్ చేసినవి. హదీసు కేవలము బలపర్చు సాక్షి మాత్రమే. ఖుర్ఆన్, సున్నత్ మార్గదర్శకము చూపునప్పుడు హదీసు రూపురేఖలు గూడలేవు. అప్పుడు హదీసు ఖురాన్ కంటే గొప్పదనుట సమంజసమా? కనుక హదీసు ఖుర్ఆన్‌ను, సున్నత్‌ను బలపరుచునని తెలిసినది. ఖుర్ఆన్ ఉద్దేశమును తెలుపును. సున్నత్ అనగా హజ్రత్ సల్లం స్వయముగా కార్యములు చేసి సహాబాలకు చూపిన మార్గము, వంద యాభై సంవత్సరముల తరువాత గ్రంధ రూపముదాల్చినది. సున్నత్ కాదు. వాటి నామము హదీసు. ప్రారంభములలో వేల మంది సజ్జన ముస్లిములు ఆచరించిన కార్యములు సున్నత్ అనబడును. ఖుర్ఆన్, సున్నత్‌ను వ్యతిరేకించని హదీసు ఎక్కువ భాగము అనుమానస్పదముగానున్నను అనుసరించవలెను. హదీసులయందు ఇస్లామ్ సమస్యల కోశాగారము గలదు.

కనుక హదీసును ఆదరించకపోవుట ఇస్లామ్ ఒక భాగమును విడిచునట్లే అగును. ఖుర్ఆన్ సున్నత్‌కు భిన్నముగా ఉన్న లేదా సహి బుఖారికి విరుద్ధముగా ఉన్న హదీసు స్వీకరించబడదు. అట్లు కానిచో ఖుర్ఆన్‌ను, ఖుర్ఆన్‌కు అనుకూలముగా నున్న మొత్తము హదీసులను రద్దు చేయవలసి వచ్చును. ఖుర్ఆన్, సున్నత్‌ను వ్యతిరేకించు, ఖుర్ఆన్ ను బలపర్చు హదీసుల వవిరుద్ధముగా నున్న హదీసును నమ ధైర్యము ఏ నిష్ఠాపరుడు చేయదని నా నమ్మకం. హదీసులను ఆదరించి వాటితో లాభము పొందుము. అవి హజ్రత్ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో సంబంధము గలవి. ఖుర్ఆన్, సున్నత్ రద్దు చేయనంత వరకు మీరు కూడ రద్దు చేయకుము. హదీసులను అనుసరించే మీ కార్యములు, కదలికలు, అమలుండవలెను. కాని దానిని బలపరుచు హదీసేదేని మీ వద్ద నుండవలెను.

ఖుర్ఆన్ ఆదేశాలకు పూర్తిగా విరుద్ధముగా నున్న ఏదైన హదీసు ఉన్నచో మీ అశ్రద్ధల వలన మీరట్లు భావించిరేమో అన్వేషించుము. అప్పుడు కూడ ఆ విరుద్ధత దూరము కానిచో అది రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నుండి కాదని భావించి దానిని విడిచి పెట్టుము.

ఒక బలహీన హదీసు ఖుర్ఆన్ ప్రకారమున్నచో దానిని స్వీకరించుము. ఖుర్ఆన్ దానిని దృవీకరించుచున్నది. ఏదేని ఒక హదీసు భవిష్యత్తు వాణితో కూడినది ఉన్నచో హదీసులను క్రోడీకరించువారు దానిని బలహీనమైనదిగా పరిగణించినను ఆ భవిష్యత్ వాణి మీ కాలమునందు గాని, దీనికి పూర్వము నందు గానిపూర్తైనచో దానిని నిజమైనదని గుర్తుంచుము. దీనిని బలహీనమైనదని ప్రకటించిన వారిని అపమార్గులని భావించుము. ఇట్టి హదీసులు అనేకములు. వాటిలో నుండి ఏదేని ఒక హదీసు భవిష్యత్ వాణి పూర్తి అయినచో అది బలహీనమైనదని రద్దు చేయుట అధర్మము కాదా?.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 28-30)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (ఉపన్యాసం జల్సా సాలాన ఖాదియాన్ 2017)

## " నమాజ్ స్థాపన "

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి ఉపదేశాల వెలుగులో.

గౌరవ శ్రోతలారా! సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఉపదేశం ప్రకారం మనం తమను తాముగా మరియు మన పిల్లలను ఎం.టి.ఏ తో అనుసందానించుకోవాలి. అప్పుడే మన రాబోవు తరాల వారు ఇలాంటి అశ్లీల కార్యక్రమాల నుండి దూరముగా ఉంటారు. ఈ విషయమును గూర్చి మరొక సందర్భములో హుజూర్ గారు ఇలా తెల్పిరి: ప్రతి రోజు ఒక గంట అయినా క్రమం తప్పకుండా ఎం.టి.ఏ కార్యక్రమాలను చూడాలి. ఖలీఫాల ప్రసంగాలు మరియు వారి ఉపన్యాసాలను వినుటకు ప్రత్యేకమైన శ్రద్దను కనబర్చాలి. అప్పుడే మన గృహాలు శాంతికి నిలయమవుతాయి. గృహాలలో ప్రశాంతత, శాంతి బాసిల్లినప్పుడే అనుగ్రహాలు, శుభములు అవతరిస్తాయి. ఏ గృహస్తులు అలాంటి పనికి మాలిన టీ.వి కార్యక్రమాలను చూసెదరో వారి గృహాలు అశాంతికి, అలజడులకు కారణమగును. ఫలితముగా నమాజ్‌ల నుండి దూరమవుతారు.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ విధముగా తెల్పిరి. " వీరు నమాజ్‌ల పట్ల అశ్రద్ధ చూపుతున్నారని, సామూహిక నమాజ్‌లే గాకుండా ఇతర నమాజ్‌లను కూడ సలుపడం లేదని, పైగా వీరికి ధార్మిక పరిజ్ఞానం ఏమాత్రము లేదని అనేకమంది భార్య భర్తలు పరస్పరం పిర్యాదులు చేసుకోవడం అందులో స్త్రీలే పురుషులపై అధికముగా పిర్యాదులు చేయడంను మనము చూస్తూనే ఉన్నాము. ఇలాంటి పురుషులు చందాలలో కూడ వెనుకంజ వేస్తుంటారు. టీ.విలలో పనికిరాని కార్యక్రమాలను చూస్తుంటారని, పిల్లల శిక్షణ విషయములో కూడ ఏలాంటి శ్రద్ధ చూపడం లేదని, తమను తాము ఇంటికి పెద్దగా భావించుకొని కొట్టడం, తిట్టడం తప్ప ఏ విధముగాను సహకరించరని అనేక మంది భార్యలు వారి భర్తలపై పిర్యాదులు కూడ చేస్తున్నారు. పురుషుల నుండి స్త్రీలు నేర్చుకోవలసినది పోయి స్త్రీల నుండే పురుషులు నేర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. లేదా కొన్ని విషయాలలో వారి భర్తలకు వారు వారు సూచనలు సలహాలు ఇస్తుంటారు. పిల్లలకు సరైన శిక్షణలేని గృహాలను పరిశీలించినచో ఆ గృహ పురుషులు పిల్లలను పట్టించుకోవడమే లేదనే ప్రధాన కారణం మనకు కనిపిస్తుంది. లేనిచో స్మృతి మించి వ్యవహరిస్తారు. ( మా తండ్రి మాతోగాని మా తల్లితో గాని సరిగా వ్యవహరించడం లేదని అనేక మంది పిల్లలు నాకు తెల్పుతుంటారు). కావున ఒకవేళ తమ గృహాలలో ప్రశాంతత నెలకొనాలన్న పిల్లలకు సరైన శిక్షణ ఇవ్వాలన్న మరియు వారిని ధార్మికతతో ముడిపడేలా చేయాలన్నా పురుషులు తమ ప్రవర్తనను మార్చుకోవాలి.

(ఖుత్బాతే జుమాఅ, మే 19, 2017)

గౌరవ శ్రోతలారా! పవిత్ర ఖుర్ఆన్‌లో విశ్వాసుల అనవసర మరియు పనికి మాలిన పనుల నుండి దూరం ఉంటారని చెప్పబడింది. ఈ కాలంలో అనేక అసహ్య పనులు ఉనికిలోకి వచ్చాయి. వీటి వల్లనే ప్రపంచములో అశ్లీలత వ్యాపిస్తున్నది. నమాజ్ ఈ అసభ్యలతో రక్షణకు గొప్ప మార్గము కావున సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ కాలపు దురాచారాలను నమాజ్‌తో సంస్కరించుకోవాలని ఇట్లు తెల్పిరి. " వ ఇజా మర్రు బి ల్లఘ్వి మర్రూ కిరామా" నేను ముందు తెల్పినట్లుగా ఈ కాలంలో అంతర్జాలం మరియు టీ.వి చానల్లు చిత్ర విచిత్ర కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నాయి. నేటి యువతి యువకులు పాఠశాలలో, కళాశాలలో గ్రూపులుగా తిరుగుతుంటారు. క్లబ్బులకు వెళ్ళుతుంటారు. డ్యాన్సులు చేస్తుంటారు. వివిధ రకాల చెడలకు అలవాటై పోయారు. వీరితో పనికి మాలిన, సిగ్గు పడేలా కార్యక్రమాలను రూపొందించి ప్రసారాలు చేస్తుంటారు. ఒక విశ్వాసి ఈ కార్యక్రమాల నుండి దూరముగా ఉండాలి. మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసినామని, అల్లాహ్ యొక్క నిజమైన దాసులమని ఒకవైపు ప్రకటించుకొంటూ మరోవైపు ఇలాంటి కార్యక్రమాలను చూడాలను కోవడం శ్రేయస్కరము కాదు. కావున వ్యక్తిత్వాన్ని నాశనం చేయు వీటి నుండి ఒక స్వచ్ఛమైన అహ్మదీ ఎల్లప్పుడు దూరముగా ఉండాలి. (ఖుత్బా జుమా, 5-9-2009)

మరల హుజూర్ అన్వర్ ఇలా తెల్పిరి: నమాజ్ మానవున్ని చెడుల నుండి కాపాడుతుంది. అశ్లీలతల నుండి అసభ్యతల నుండి కాపాడుతుంది. మానవున్ని పవిత్రున్ని చేస్తుంది. వారి ఆత్మను పరిశుద్ధం చేస్తుంది. నమాజ్ విశ్వాసికి ఉన్నత స్థానము, స్వర్గపు తాళము చెవి వంటిది. నమాజ్ వలన అల్లాహ్ అనుగ్రహము లభిస్తుంది. అల్లాహ్ సంతృప్తిని, సామిప్యతను ప్రాప్తింపజేస్తుంది. నమాజ్ మానవున్ని సోమరితనం నుండి కాపాడుతుంది. సమయపాలనను నేర్పుతుంది. భౌతిక మరియు ఆధ్యాత్మిక పవిత్రతను సూచిస్తుంది.

(మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ వార్షిక సమావేశము సందర్భముగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ సందేశం 2007)

గౌరవ శ్రోతలారా! అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి విజయము దైవారాధనలో ఉన్నత స్థాయిని నెలకొల్పుటలోనే గలదు. మన అదృష్టమేమనగా అల్లాహ్ తాలా మనకు ఖలీఫతుల్ మసీహ్ రూపంలో ఒక గొప్ప నాయకున్ని అందించినాడు. వారు మన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకై నిరంతరం కృషి చేస్తూ మన గురించి ఆలోచిస్తూ, జమాఅత్ సభ్యులకు శిక్షణ నిస్తున్నారు. కావున వారు ఒంటరిగా ఉన్నా లేదా సామూహికముగా ఉన్నా జమాఅత్ సభ్యుల శిక్షణ కొరకు నమాజ్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపమని, తమ వ్యక్తి గత సందేశాలలో సూచించడం జరుగుతుంది. సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిట్లు తెల్పిరి.

నేను కొన్ని సందర్భాలలో సభ్యులను నమాజ్‌ల పట్ల నిరంతర శ్రద్ధ చూపుతున్నారా? లేదా? అని ప్రశ్నించినప్పుడు అనేకులు పొంతన లేని సమాధానాలు ఇస్తుంటారు. కాని అల్లాహ్ తాలా నమాజ్‌లకు సంబంధించి " నమాజ్‌లను స్థాపించమని, సామూహికముగా, నిర్ణయిత సమయములో నమాజ్ చేయమని తెల్పుచున్నాడు. " ఈ విషయమునే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు. " ఇన్నస్సలాత కానత్ అలల్ మోమినీన కితాబన్ మౌఖూతా" (అన్నిసా: 104) అనగా నమాజ్ విశ్వాసులపై నియమిత సమయములో సల్పుటను విధిగా నియమించబడింది. (మల్‌అలే రహ్ సంపుటి 5, భాగం 3, పుట 40-42)

గౌరవ శ్రోతలారా! నమాజ్ విశ్వాసి ఆత్మకు ఆహారము. విశ్వాసి అల్లాహ్ ఆస్థానమునకు వెళ్ళినప్పుడు కలిగే ఆనందము, సంతృప్తి మరెక్కడా లభించదు. హదీసులలో ఇలా గలదు. ఒక అనుచరుడి కాలుకు బాణం దిగి ఉన్నందున దానిని తీయబోగా, ఆ అనుచరుడికి నొప్పి, బాధ కలుగసాగెను. అప్పుడా అనుచరుడు తను నమాజ్ సల్పుచున్నప్పుడు ఆ బాణమును తీయమని సూచించెను. కావున మనము కూడ ఆ విధముగా నమాజ్‌లో లీనము కావాలి. ఇలాంటి భక్తి పూర్తి నమాజ్‌లనే సలుపాలని మన వర్తమాన హుజూర్ మనకు పదే పదే సూచించసాగిరి. ఇందుకు సంబంధించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యాఖ్యలను కూడ ఇలా వివరించిరి. (9వ పేజీలో చదువుము)

# జుమా ప్రసంగము

కొన్ని రోజుల నుండి నేను బదర్ యుద్ధములో పాల్గొన్న అనుచరుల గురించి ప్రస్తావించుచున్నాను. చరిత్ర కథనములలో కొందరు అనుచరుల జీవిత చరిత్ర సంఘటణలు చాలా వివరముగా లభించును. కాని చాలా మంది గురించి చాలా సంక్షిప్తముగా మాత్రమే లభించును. ఏది ఏమైనప్పటికి బదర్ యుద్ధములో పాల్గొన్నందుకు వారికొక ప్రత్యేక స్థానము లభించెను. కనుక కొన్ని పంక్తులైనను వాటిని నేను ప్రస్తావించెదను. అతి కొద్ది సమాచారము లభించిన అనుచరుల గురించి నేను నేడు ప్రస్తావించెదను.

అదే విధముగా నౌఫిల్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ నజ్ల అను మరొక అనుచరులు గలరు. వీరు కూడ ఒహద్ యుద్ధములోనే మృతి చెందినారు. కొందరు వీరి నామము నౌఫిల్ బిన్ సఫ్‌లబా బిన్ అబ్దుల్లాహ్ బిన్ నజ్ల బిన్ మాలిక్ బిన్ అజ్‌లాన్‌గా పేర్కొనిరి. వీరు బదర్ మరియు ఒహద్ యుద్ధాలలో పాల్గొనిరి. చివరికి ఒహద్ యుద్ధాములో మృతి చెందిరి. వీరికి కూడ ఎలాంటి సంతానము లేకుండెను.

మరొక అనుచరులు హజ్రత్ వదీఅ బిన్ అమ్రూ ఉండేవారు. ఇబ్నే కల్బి వీరి నామమును వదీల బిన్ అమ్రూ బిన్ యసార్ బిన్ ఔఫ్ అని పేర్కొనిరి. మరియు అబూ ముఅషిర్ వీరి నామమును రిఫఅ బిన్ అమ్రూ బిన్ జరాద్‌గా పేర్కొనిరి. వీరు బనూ నజ్జార్‌కు సమీపులైన బనూ జహీన తెగకు చెందిన వారు. వీరు బదర్ మరియు ఒహద్ యుద్ధాలలో పాల్గొనిరి. హజ్రత్ రబీఆ బిన్ అమ్రూ వీరి సోదరుడు.

అదే విధముగా మరొక అనుచరుడు అబ్బాద్ బిన్ ఖైస్ గలరు. వీరు కూడ హిజ్రి 8వ సంవత్సరము మోత యుద్ధములో మృతి చెందినారు. వీరి నామమును గూర్చి కూడ బేధాభిప్రాయాలు గలవు. కొన్ని చోట్ల వీరి నామము ఉబ్బాదహ్ బిన్ ఖైస్ బిన్ అయిషా అని లభిస్తుంది. వీరి తాతా గారి నామము అబ్సా. హజ్రత్ అబ్బాద్ హజ్రత్ అబూదర్దా (రజి) కు పినతండ్రి. హజ్రత్ అబ్బాద్ బదర్, ఉహద్, ఖన్దఖ్, ఖైబర్ లో హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి ప్రయాణించిరి. హుదేబియా సంధి సమయంలో కూడ వీరు పాల్గొన్నారు. చివరికి మోత యుద్ధములో వీరు మృతి చెందిరి.

మరొక అనుచరుడు హజ్రత్ హబ్బాబ్ మున్జిర్ బిన్ జమూహ్ గలరు. మీరు హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ సమయంలో మృతి చెందిరి. హజ్రత్ హబ్బాబ్ బదర్, ఉహద్ ఖందఖ్ యుద్ధములతో పాటు ఇతర యుద్ధాలన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పోరాడిరి. ఉహద్ యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట వారుస్థిరముగా నిలబడిరి. మరణించుటకు కూడ వారు ప్రతిజ్ఞ చేసిరి.

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ జిబ్రాయీల్ అలైహిస్సలాం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించి ఇట్లనెను. హజ్రత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ ఇచ్చిన సలహా చాలా మంచిదని తెలిపెను. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ హబ్బాబ్! నీవు తెలివితో కూడిన సలహానిచ్చావని కొనియాడిరి. బదర్ యుద్ధములో ఖజ్‌రుజ్ వర్గీయుల పతాకము హజ్రత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ చేతికి ఇచ్చెను. హజ్రత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ 33 సంవత్సరముల వయస్సులో బదర్ యుద్ధములో పాల్గొనిరి.

హజ్రత్ ముఆజ్ తన తండ్రి రఫాఅ బిన్ రాఫిఆతో ఇలా తెల్పిరి. వీరి తండ్రి అనగా రఫాఅ బిన్ రాఫిఆ బదర్ యుద్ధములో పాల్గొన్న అనుచరులలో ఒకరు. వారిట్లనిరి. జిబ్రయీల్ నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ముసల్మానులలో బదర్ యుద్ధములో పాల్గొన్న వారికి ఏ స్థానమును కేటాయిస్తున్నారని ప్రశ్నించిరి. అందరి కన్న ఉత్తములు అని లేదా ఇలాంటి మరేదైన పదాలను ఉచ్చరించి సమాధానమిచ్చిరి. అందుకు జిబ్రాయీల్ ఇలా తెలుపెను. బదర్ యుద్ధములో పాల్గొన్న దేవదూతలు కూడ శ్రేష్టమైన వారే.

**సయ్యద్నా అమీరుల్ మూమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 06 జులై 2018 ( 06 వఫా 1397 హి.షు) తేదీన బైఅతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ـ مٰلِكِ يَوْمِ الدِّينِ ـ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ـ

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ـ

కొన్ని రోజుల నుండి నేను బదర్ యుద్ధములో పాల్గొన్న అనుచరుల గురించి ప్రస్తావించుచున్నాను. చరిత్ర కథనములలో కొందరు అనుచరుల జీవిత చరిత్ర సంఘటణలు చాలా వివరముగా లభించును. కాని చాలా మంది గురించి చాలా సంక్షిప్తముగా మాత్రమే లభించును. ఏది ఏమైనప్పటికి బదర్ యుద్ధములో పాల్గొన్నందుకు వారికొక ప్రత్యేక స్థానము లభించెను. కనుక కొన్ని పంక్తులైనను వాటిని నేను ప్రస్తావించెదను. అతి కొద్ది సమాచారము లభించిన అనుచరుల గురించి నేను నేడు ప్రస్తావించెదను.

వీరులో ప్రథమముగా నేను సుబైఅ బిన్ ఖైస్ బిన్ అయిషా గురించి ప్రస్తావించెదను. కొందరు వారి తాత పేరును అబస అని పిలువగా, మరి కొందరు అయిషా అని కూడ పిలుచేవారు. మొత్తానికి వారు అన్సార్‌కు చెందిన ఖజ్రజ్ వర్గమునకు చెందినవారు. వీరు బదర్, ఒహద్ యుద్ధాలలో పాల్గొనిరి.

(అసదుల్ ఘాబా, సంపుటి 2,పుట 407,సుబైఅ బిన్ ఖైస్(రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ అల్ ఇల్మియతు బెహ్‌రూత్) (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 403. సుబైఅ బిన్ ఖైస్(రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ అల్ ఇల్మియతు బెహ్‌రూత్ 1990)

వీరి తల్లి పేరు ఖదీజ బిన్త్ ఉమర్ బిన్ జైద్. సుబైఅ బిన్ ఖైస్‌కు ఒక కుమారుడు కూడ ఉన్నాడు. అతడి పేరు అబ్దుల్లాహ్. అబ్దుల్లాహ్ తల్లి బనూజదారా వర్గమునకు చెందినవారు. అబ్దుల్లాహ్ బాల్యములోనే మరణించెను. అతడు గాకుండా మరెలాంటి సంతానం కూడ సుబైఅకు లేదు. హజ్రత్ అబాదత్ బిన్ ఖైస్ సుబైఅ యొక్క సోదరుడు. సుబైఅకు జైద్ బిన్ ఖైస్ అనే సొంత సోదరుడు కూడ ఉండేవాడు.

రెండవ అనుచరులు హజ్రత్ ఉనైస్ బిన్ ఖతాదహ్. వీరు ఒహద్ యుద్ధములో మృతి చెందిరి. కొందరు వీరిని అనస్ అనే నామముతో పిలిచేవారు. మొత్తానికి వారి అసలైన నామము ఉనైస్. ముహమ్మద్ బిన్ ఇస్‌హాఖ్ మరియు ముహమ్మద్ బిన్ ఉమర్ వీరి పేరు ఉనైస్ అనే వ్రాసారు. వీరు బదర్ యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతోడుగా ఉండిరి. ఒహద్ యుద్ధములో వీరు అమరులైనారు. వీరికి కూడ కుమారులు లేరు. వీరు ఒహద్ యుద్ధములో అమరత్వం పొందు సమయంలో ఖన్‌సా బిన్ ఖిదామ్ అనే మహిళ ఉనైస్ బిన్ ఖతాదహ్ నిఖాలో ఉన్నట్లు మరొక కథనములో గలదు.

(అసదుల్ ఘాబా, సంపుటి 1,పుట 305,306, ఉనైస్ బిన్ ఖతాదహ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ అల్ ఇల్మియతు బెహ్‌రూత్) (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 353,354. ప్రచురణ దారుల్ కుతుబ్ అల్ ఇల్మియతు బెహ్‌రూత్ 1990)

మరో అనుచరుడు నామము ములైల బిన్ వబరత్. వీరి నామము విషయములో కూడ విభిన్న కథనాలు గలవు. ఇబ్నే ఇస్‌హాఖ్ మరియు అబూ నయీమ్ వీరి నామమును ములైల బిన్ వబరత్ బిన్ అబ్దుల్ కరీం

బిన్ ఖాలిద్ బిన్ అజ్లాన్‌గా పేర్కొనడం జరిగింది. కాని అబూ ఉమర్ మరియు కల్బి గార్లు మాత్రం వీరి నామమును ములైల బిన్ వబరత్ బిన్ ఖాలిద్ బిన్ అజ్లాన్ అని మాత్రమే పేర్కొన్నారు. మధ్యలో గల అబ్దుల్ కరీంను తీసివేశారు. వీరు ఖజ్రజ్ శాఖకు చెందిన బనూ అజ్లాన్ వర్గమునకు చెందినవారు. వీరు బదర్, ఒహద్ యుద్ధాలలో పాల్గొన్నారు.

(అసదుల్ ఘాబా, సంపుటి 5,పుట 251, లైల్ బిన్ వబరత్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ అల్ ఇల్మియతు బెహ్‌రూత్)

వీరికి జైద్ మరియు హబీబ నామము గల సంతానముండెను. వారి తల్లి నామము ఉమ్మేజైద్ బిన్తిల బిన్ మాలిక్. హ్జ్రత్ ములైల సంతానము ముందుకు కొనసాగలేదు.

(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 416. ములైల్ బిన్ వబరత్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ అల్ ఇల్మియతు బెహ్‌రూత్ 1990)

వీరినేఇబ్నే ఖాలిద్ బిన్ అజ్లాన్ అని పిలిచేవారు. వీరు బదర్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధాలలో కూడ ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తోడుగా ఉండిరి.

(అల్ అక్‌మాల్ ఫి రఫహ్‌ల్ అర్‌తాయిాబ్ అనిల్ మోతలఫ్ సంపుటి 7, పుట 222, బాబ్ మలకాన్ వ మల్‌కాన్ బాబ్ ములైల్ వ ములైక్ ఆధారం మక్తుబుల్ షామ్‌లా)

అదే విధముగా నౌఫిల్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ నజ్ల అను మరొక అనుచరులు గలరు. వీరు కూడ ఒహద్ యుద్ధములోనే మృతి చెందినారు. కొందరు వీరి నామము నౌఫిల్ బిన్ సఫ్‌లబా బిన్ అబ్దుల్లాహ్ బిన్ నజ్ల బిన్ మాలిక్ బిన్ అజ్లాన్‌గా పేర్కొనిరి. వీరు బదర్ మరియు ఒహద్ యుద్ధాలలో పాల్గొనిరి. చివరికి ఒహద్ యుద్ధములో మృతి చెందిరి. వీరికి కూడ ఎలాంటి సంతానము లేకుండెను.

(అసదుల్ ఘాబా, సంపుటి 5,పుట 346,347 నౌఫిల్ బిన్ షల్‌బా (రజి) (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ అల్ ఇల్మియతు బెహ్‌రూత్) (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 415. నౌఫిల్ బిన్ అబ్దుల్లాహ్ (రజి)ప్రచురణ దారుల్ కుతుబ్ అల్ ఇల్మియతు బెహ్‌రూత్ 1990)

మరొక అనుచరులు హ్జ్రత్ వదీఅ బిన్ అమ్రూ ఉండేవారు. ఇబ్నే కల్బి వీరి నామమును వదీల బిన్ అమ్రూ బిన్ యసార్ బిన్ ఔఫ్ అని పేర్కొనిరి. మరియు అబూ ముఅషిర్ వీరి నామమును రిఫఅ బిన్ అమ్రూ బిన్ జరాద్‌గా పేర్కొనిరి. వీరు బనూ నజ్జార్‌కు సమీపులైన బనూ జహీన తెగకు చెందిన వారు. వీరు బదర్ మరియు ఒహద్ యుద్ధాలలో పాల్గొనిరి. హ్జ్రత్ రబీఆ బిన్ అమ్రూ వీరి సోదరుడు.

(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 377. వదీఅ బిన్ అమ్రూ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ అల్ ఇల్మియతు బెహ్‌రూత్ 1990) ( అల్ అసాబ ఫిల్ తమీజి స్వహాబా సంపుటి 2, పుట 392 రబీఅ బిన్ అమ్రూ ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియతు బెహ్‌రూత్1995)

అదే విధముగా మరొక అనుచరులు యజీద్ బిన్ ముజ్జిర్ బిన్ సరహ్ బిన్ ఖన్నాస్ గారు ఉండిరి. వీరు బనూ ఖజ్‌రజ్ వర్గమునకు చెందినవారు. బైఅత్ ఉక్బాలో కూడ వీరు పాల్గొన్నారు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం యజీద్ బిన్ ముజ్జిర్ మరియు ఆమిర్ బిన్ రబిఅ మధ్యలో సోదరత్వంను నెలకొల్పిరి. వీరు కూడ బదర్ మరియు ఒహద్ యుద్ధాలలో పాల్గొనిరి. వీరు మృతి చెందునంత వరకు వీరికి ఎలాంటి సంతానం కలుగలేదు. వీరి సోదరుడు ముఅఖిల్ బిన్ ముజ్జిర్ కూడ బైఅత్ ఉఖ్బా మరియు బదర్, ఒహద్ యుద్ధాలలో పాల్గొన్నారు.

(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 432. యజీద్ బిన్ ముజ్జిర్ (రజి) వ ఇఖ్వా ముఅఖిల్ బిత్రీన్ యసార్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ అల్ ఇల్మియతు బెహ్‌రూత్ 1990)(అసదుల్ ఘాబా, సంపుటి 5,పుట 473 యజీద్ బిన్ ముజ్జిర్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ అల్ ఇల్మియతు బెహ్‌రూత్)

అదే విధముగా మరొక అనుచరులు హ్జ్రత్ ఖారిజ బన్ హుమయ్యిర్ అష్‌జి గలరు. చరిత్రలో వీరి పేరు విషయములో కూడ భిన్నాభిప్రాయాలు గలవు. ఇబ్నే అన్‌హాఖ్ వీని నామమును ఖారిజ బిన్ హుమయ్యిర్ గా పేర్కొన్నారు. మూసా బిన్ ఉఖ్బా గారు వీరి నామమును హారిసా బిన్ హుమయ్యిర్ గా పేర్కొన్నారు. వఖ్ది గారు వీరి నామమును హంజ బిన్ హుమయ్యిర్ గా పేర్కొన్నారు. వీరి తండ్రి నామము విషయములో కూడ భిన్నాభిప్రాయాలు గలవు. కొందరు హుమయ్యిర్ అని తెలుపగా, మరి కొందరు జుమైరహ్ మరియు జుమైర్ అని పేర్కొన్నారు. మొత్తానికి అందరు మాత్రం వీరు అష్‌జఅ వంశానికి చెందినవారని, వీరి సమీపులు బనూ ఖజ్‌రజ్ అనియే అంగీకరించారు. వీరి సోదరుని నామము అబ్దుల్లాహ్ బిన్ హుమయ్యిర్. వీరు కూడ బదర్ యుద్ధములో వీరితో పాటు యుద్ధములో పాల్గొనిరి.

( అల్ అసాబ ఫిల్ తమీజి స్వహాబా సంపుటి 1, పుట 704. హారిసా బిన్ హుమయ్యిర్ (రజి), ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియతు బెహ్‌రూత్1995)(అసదుల్ ఘాబా, సంపుటి 1,పుట 649, హారిసా బిన్ ఖుమయ్యిర్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ అల్ ఇల్మియతు బెహ్‌రూత్)

అదే విధముగా మరొక అనుచరులు హ్జ్రత్ సురాఖ బిన్ అమ్రూ ఉండేవారు. వీరు అన్సార్ వర్గమునకు చెందినవారు. వీరి పూర్తి నామము సురాఖ బిన్ అమ్రూ బిన్ అతియ్యా బిన్ ఖన్‌సా వీరు అన్సార్‌లోని వారు. వీరు హిజ్రి 8వ సం॥ జమాది ఉల్ అవ్వల్‌లో జరిన మోత యుద్ధములో మృతి చెందినారు. వీరి తల్లి నామము ఉత్తైలా బిన్త్ ఖైస్. సురఖా అన్సారులోని బనూ నజ్జార్ వంటి గొప్ప కుటుంబములో జన్మించెను. వీరు ఇస్లాంను స్వీకరించు సమయమును గూర్చి కొన్ని బేధాభిప్రాయాలు గలవు. కొందరు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రత్ చేయుటకు కొన్ని రోజుల ముందు ఇస్లాంను స్వీకరించినారని తెలుపగా మరి కొందరు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రత్ చేసిన తరువాత కొన్నిరోజులకు ఇస్లాం స్వీకరించారని పేర్కొన్నారు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మిహ్‌జఅ మౌలా ఉమర్ మరియు సురాఖబిన్ అమ్రూ మధ్యలో సోదరత్వంను ఏర్పర్చినారు. వీరు బదర్, ఒహద్, ఖందఖ్, ఖైబర్ యుద్ధాలలో పాల్గొనిరి. అంతేగాకా వీరికి హుదేబియా సంది సమయంలో ఉమ్రతుల్ ఖజా సమయంలో ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యపు భాగ్యంను పొందినారు. హ్జ్రత్ సురాఖ బిన్ అమ్రూ గారికి బైఅత్ ఏ రిజ్వాన్‌లో పాల్గొనే అదృష్టం కూడ లభించింది. కాని వీరి వంశము తరువాత కాలంలో కొనసాగలేదు. నేను ముందుగా తెల్పినట్లు వీరు జమాది ఉల్ అవ్వల్ హిజ్రి 8వ సం॥లో మృతి చెందినారు.

(అల్ ఇస్తియాబ్ సంపుటి 2, పుట 580, సురాఖ బిన్ అమ్రూ (రజి) ప్రచురణ దారుల్ జమీల్ బెహ్‌రూత్ 1992) (అల్ అసాబ ఫి తమీజి స్వహాబా సంపుటి 3, పుట 34, సురాఖ బిన్ అమ్రూ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)(అత్తబుఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 393 సురాఖ బిన్ అమ్రూ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహరూత్ 1990) అయివానుల్ అసర్ సంపుటి 1, పుట 233 ప్రస్తావన అల్ మవఖాతు దారుల్ ఖలమ్ బెహ్‌రూత్ 1993)

అదే విధముగా మరొక అనుచరుడు అబ్బాద్ బిన్ ఖైస్ గలరు. వీరు కూడ హిజ్రి 8వ సంవత్సరము మోత యుద్ధములో మృతి చెందినారు. వీరి నామమును గూర్చి కూడ బేధాభిప్రాయాలు గలవు. కొన్ని చోట్ల వీరి నామము ఉబ్బాదహ్ బిన్ ఖైస్ బిన్ అయిషా అని లభిస్తుంది. వీరి తాతా గారి నామము అబ్సా. హ్జ్రత్ అబ్బాద్ హ్జ్రత్ అబుదర్దా (రజి) కు పినతండ్రి. హ్జ్రత్ అబ్బాద్ బదర్, ఉహద్, ఖన్దఖ్, ఖైబర్ లో హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి ప్రయాణించిరి. హుదేబియా సంధి సమయంలో కూడ వీరు పాల్గొన్నారు. చివరికి మోత యుద్ధములో వీరు మృతి చెందిరి.

(అత్తబుకాతుల్ కుబ్రాసంపుటి 3, పుట 403, అబ్బాద్ బిన్ ఖైస్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియతు బెహరూత్ 1990) (అసదుల్ ఘాబా సంపుటి 3, పుట 154 అబ్బాద్ బిన్ ఖైస్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహరూత్)

మరొక అనుచరుని నామము అబూ జయ్యాహ్ బిన్ సాబిత్ బిన్ నూఅమాన్ గలదు. వీరు హిజ్రి 7వ సంవత్సరమున మృతి చెందిరి. మరొక కథనములో వీరినామము ఉమయ్యర్ బిన్ సాబిత్ బిన్ నూమాన్ బిన్ ఉ మయ్య బిన్ ఇమ్రా అల్‌ఖైస్ అని గలదు. మరి కొన్ని కథనాల ప్రకారం నూమాన్ బిన్ సాబిత్ బిన్ ఇమ్రాఅల్ ఖైస్ గలదు. వీరు తమ గుర్తింపు అయినా అబూ జయ్యాహ్‌తో ప్రాచుర్యం పొందారు. బదర్, ఉహద్, ఖన్దఖ్

మరియు హుదేబియా లో కూడ వీరు పాల్గొనిరి. ఖైబర్ యుద్ధములో హిజ్రి 7 వసంవత్సరము వీరు మృతి చెందినారు. ఒక యూదుడు వీరి తలపై దాడి చేయగా వీరి తల తెగిపోయినదని కథనాలలో గలదు. ఈ విధముగా వారు మృతి చెందారు. (అసదుల్ ఘాబా, సంపుటి 6, పుట 175, అబూ జయ్యాహ్ (రజి) బిన్ సాబిత్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియతు బెహ్రూత్ ) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 364-365, అబూ జయ్యాహ్ ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

అనుచరులలో మరొక అనుచరుడి నామము హజ్రత్ అనస. వీరు బదర్ యుద్ధములోనే మృతి చెందినారు. ఈ విషయములో కూడ భిన్నాభిప్రాయాలు గలవు. కొందరు హజ్రత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్ కాలం వరకు సజీవముగానే ఉన్నారని పేర్కొన్నారు. మొత్తానికి వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ద్వారా విడుదల చేయబడిన హబ్షీ బానిస. వీరి నామము అనస. వీరిని అబూ అనస అని కూడ పిలుస్తారు. కొందరి దృష్టిలో వీరి గుర్తింపు అబూ మస్రూహ్‌గా కూడ గలదు. ఇస్లాం ప్రారంభ ప్రచార కాలంలోనే హజ్రత్ అనస (రజి) ఇస్లాంను స్వీకరించిరి. హిజ్రత్ సమయంలో వీరు మదీనాకు చేరుకొనిరి. మదీనాలో హజ్రత్ సఅద్ బిన్ ఖైసమ అతిథులుగా ఉండిరి. వీరు జీవించి ఉన్నంత కాలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సేవలో నిమగ్నమై ఉండేవారు. వీరు ఎంతటి విధేయత కల్గిన సేవకులనగా, ఒకవేళ కూర్చోదలచినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి తీసుకొని కూర్చునేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు వీరుబదర్ యుద్ధములో పాల్గొన్నారు.

(అసదుల్ ఘాబా, సంపుటి 1, పుట 301, 302 అనస (రజి), ప్రచుర దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్రూత్) (అల్ అసబా ఫి త్తమీజి స్సహాబ, సంపుటి 1, పుట 283 అనస మౌలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియతు బెహ్రూత్ 1995)

మరో అనుచరులు హజ్రత్ అబూ ఖబ్షా సులైమ్ గారు ఉండిరి. అబూ ఖబ్షా వీరి బిరుదు. వీరు హజ్రత్ ఉమర్ (రజి) కాలంలో మృతి చెందిరి. కొందరు వీరిని సల్మా అనే నామముతో గుర్తించెదరు. వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిచే విడుదల చేయబడిన ఫారసి బానిస. వీరు కూడ బదర్ యుద్ధములో పాల్గొన్నారు. వీరు ఔస్ ప్రాంతములో జన్మించిరి. వారి ప్రాంతము మరియు వంశమును గూర్చి అనేక రకాల ప్రస్తావనలు గలవు. కొందరు ఫారసీయుడని, కొందరు దౌసీయుడని, కొందరు మక్కాకు చెందినవారని చెప్పుకోవడం జరిగింది. వీరుకూడ ఇస్లాం ప్రారంభ ప్రచార కాలంలోనే ఇస్లాంను స్వీకరించిరి. హిజ్రత్‌కు అనుమతి లభించిన తరువాత వీరు మదీనాకు హిజ్రత్ చేసి వచ్చిరి. బదర్ తోపాటు అన్ని యుద్ధాలలో వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాల్గొనిరి.

(అల్ అసబా ఫిత్తమీజి స్సహాబ సంపుటి 7, పుట 284, అబూ ఖబ్షా (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియతు బెహ్రూత్ 1995)

హజ్రత్ అబూఖబ్షా మదీనాకు హిజ్రత్ చేసినప్పుడు వీరు హజ్రత్ కుల్సుం బిన్ అదమ్ గృహములో బస చేసిరి. మరి కొన్ని కథనాల ప్రకారం వీరు హజ్రత్ సఅద్ బిన్ ఖైసమా గృహములో బస చేసిరి. హజ్రత్ ఉమర్ (రజి) ఖలీఫాగా ఎన్నుకోబడుటకు ముందే వీరు మృతి చెందిరి. అనగా హిజ్రి 13వ సంవత్సరము 22 జమాది ఉస్సాని.

(అత్తబుఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 36, అబూ కబ్షా (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ల్ ఇల్మియతు బెహరూత్ 1990)

మరల మర్సద్ బిన్ అబి మర్సద్ గలరు. వీరు హిజ్రి మూడవ సంవత్సరము సఫర్ మాసములో రజీఇ ప్రాంతములో మృతి చెందినారు. వీరు కూడ బదర్ యుద్ధములో పాల్గొన్నారు. వీరు హజ్రత్ హంజా బిన్ అబ్దుల్ ముతల్లిబ్ సామిప్యులు. వీరు తమ తండ్రితో బదర్ యుద్ధములో పాల్గొన్నారు. వీరు కూడ ఇస్లాం ప్రారంభ కాలములోనే ఇస్లాంను స్వీకరించిరి. బదర్ యుద్ధము కన్న పూర్వమే వీరు హిజ్రత్ చేసి మదీనా చేరుకొనిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఔస్‌బిన్ సామత్ తో వీరికి సోదరత్వంను ఏర్పర్చిరి. బదర్ యుద్ధములో వీరు గుర్రముతో యుద్ధ మైదానమునకు వచ్చిరి. ఆ గుర్రమునకు సబల్ అని నామకరణం చేసెను. ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా వ్రాసిరి. హజ్రత్ మర్సద్ (రజి) రజీఇ ప్రాంతమునకు పంపిన సైన్యానికి సైన్యాధికారిగా కూడ వ్యవహరించెను. వీరిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ప్రాంతమునకు పంపిరి. ఈ సంఘటన హిజ్రి మూడవ సంవత్సరము సఫర్ మాసములో జరిగినది. కొన్ని కథనాలలో ఈ సైన్యపు పగ్గాలు హజ్రత్ హాసిమ్ బిన్ సాబిత్ చేతిలో ఉన్నట్లు గలవు.

(అత్తబుఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 35, అబూ మసద్ (రజి) మర్సద్ బిన్ అబి మర్సద్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియతు బెహ్రూత్ 1990).

వీరి మరణపు సంఘటన ఇలా గలదు. బనూ హజల్ మరియు బనూ ఖర్రా ఇరువురు ఇస్లాం స్వీకరిస్తున్నట్లు ప్రదర్శిస్తూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరి మాకు ధార్మిక విద్యను నేర్పించుటకు కొంతమంది మౌల్వీలను పంపగలరని వేడుకొనిరి. (ఈ విషయమును గూర్చి కథనాలలో భిన్నాభిప్రాయాలు గలవు) హజ్రత్ మర్సద్ (రజి) లేదా హజ్రత్ ఆసిమ్ (రజి) గారి నాయకత్వములో ఒక జమాఅత్ ను పంపడం జరిగింది. వీరు రజీఇ ప్రాంతమునకు చేరుకోగానే బనూ హుజైల్ ఖడ్గములు తీసుకొని వీరి వద్దకు చేరి, మేము మిమ్ము హతమార్చుటకు రాలేదు. మిమ్ములను బంధించి మక్కా వారికి అప్పగించి వారి నుండి కొంత ధనమును సేకరించాలన్నదే మా ప్రయత్నంమని, మిమ్ములను కాపాడతాము, మీ ప్రాణాలను రక్షిస్తామని నమ్మబలికిరి. అప్పుడు హజ్రత్ మర్సద్ (రజి), హజ్రత్ ఖాలిద్ (రజి) హజ్రత్ ఆసిమ్ (రజి) మీ వాగ్దానాలపై మాకు నమ్మకం లేదని తెలుపుచూ ఆ ముగ్గురు వారితో పోరాడుతూ వీర మరణం పొందిరి.

(సీరతుస్సహాబా, షా మోహియొద్దీన్ అహ్మద్ నద్వి సంపుటి 2, భాగము 2, పుట 555, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి)

మరొక అనుచరులు హజ్రత్ అబూ మర్సద్ కన్నాజ్ బిన్ అల్ హుసేని ఘన్వి గలరు. వీరు హిజ్రి 12వ సంవత్సరములో మృతి చెందినారు. కొందరి దృష్టిలో వీరి బిరుదు అబూ హిస్న్ అని కూడ గలదు. వీరు సిరియా ప్రాంతవాసులు. వీరు ఇస్లాం ప్రారంభ ప్రచార కాలంలోనే ఇస్లాంను స్వీకరించిరి. హిజ్రత్‌కు అనుమతి లభించిన తరువాత వీరు మదీనాకు వెళ్ళిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరికి మరియు హజ్రత్ అబాదహ్ బిన్‌సామత్ (రజి) మధ్య సోదరత్వంను ఏర్పర్చిరి.

(సీరతుస్సహాబా, షా మోహియొద్దీన్ అహ్మద్ నద్వి సంపుటి 2, భాగము 2, పుట 581, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి)

హజ్రత్ అబూ మర్సద్ రజియల్లాహు అనుహు మరియు వారి కుమారుడు మదీనా వైపు హిజ్రత్ చేసినప్పుడు ఇరువురు హజ్రత్ కుల్సుం బిన్ హదమ్ గృహములో బస చేసిరి. కొన్ని కథనాలలో వారివురు హజ్రత్ సఅద్ బిన్ ఖైసమ గృహములో బస చేసినట్లు గలదు. హజ్రత్ అబూ మర్సద్ అన్ని యుద్ధాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాల్గొనిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 34, 35 అబూ మర్సద్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ బెహ్రూత్ 1990)

హజ్రత్ అబూ మర్సద్‌కు చరిత్రలో మరికొంత ప్రాముఖ్యత గలదు. హజ్రత్ హాతిబ్ బిన్ అబి బల్తా మక్కా విజయము నకు పూర్వము తమ వంశస్థుల సురక్షణ కోసం రహస్యముగా ఒక లేఖ ద్వారా మక్కాపై దాడి గురించి సమాచారమును అందించ దలిచెను. ఈ విషయము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిసినది. అల్లాహ్ తాలా వారికి దైవవాణి ద్వారా తెలిపినాడు. ఆ లేఖను ఒక మహిళ తీసుక వెళ్ళుచుండెను. వెంటనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముగ్గురు గుర్రపు స్వారి చేయువారిని ఆ మహిళ వైపు పంపుచూ లేఖను తీసుకరమ్మని ఆదేశించిరి. వారు ఆ మహిళ వద్దకు చేరుకొని ఆమే నుండి ఆ లేఖను తీసుకొని వచ్చిరి. వారిలో హజ్రత్ అబూ మర్సద్ కూడ ఉండిరి. హజ్రత్ అలీ ఈ విధముగా ఉల్లేఖించిరి. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను మరియు అబూ మర్సద్ ఘన్వి మరియు జుబైర్‌ను లేఖను తీసువచ్చుటకు పంపిరి. మేము గుర్రాలపై వెళ్ళాము. మీరు త్వరగా రౌజయే ఖాఖ్ వద్దకు చేరుకొనుమని ఆదేశించిరి. ఆ ప్రాంతములో మీకు ఒక అవిశ్వాస మహిళ

కనిపించును. ఆమే వద్ద మక్కా వాసుల కొరకు హాతిబ్ బిన్ బల్తాఅ వ్రాసిన లేఖ గలదు. ఈ ఇది బుఖారికి చెందిన హదీస్.

(సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ ఫజల్ మిన్ షహదు బదరన్ హదీస్ 3983)

వీరు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒక హదీస్‌ను ఉల్లేఖించిరి. ముస్లిం మరియు బఘ్వీలో మొ॥వాటిలో ఈ హదీస్ గలదు. సమాధులపై కూర్చోకూడదని, వాటి వైపు ముఖము త్రిప్పి నమాజ్‌లు సల్పకూడదని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తెలుపుచుండగా నేను విన్నాను.

(అల్ అసబా ఫిత్తమీజి స్వహాబా సంపుటి 7, పుట 305 అబూ మర్సద్ ఘన్వి, (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ల్మియతు బెహరూత్ 1995)

వీరు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) ఖిలాఫత్ కాలములో అనగా హిజ్రి 12వ సంవత్సరములో 66 సంవత్సరాల వయస్సులో మృతి చెందిరి.

(సీరతు స్వహాబా షా మోఅయినోద్దీన్ అహ్మద్ నద్వీ సంపుటి 2, పుట 581, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి.)

మరో అనుచరుడు హజ్రత్ సులీత్ బిన్ ఖైస్ బిన్ అమర్ గలరు. హిజ్రి 14వ సంవత్సరము వీరు మృతి చెందిరి. హజ్రత్ సలీత్ బిన్ ఖైస్ మరియు హజ్రత్ అబూసల్మ ఇద్దరు ఇస్లాం స్వీకరించిన తరువాత బనూ ఔదీ వంశపు అదీ బిన్ నజ్జార్ విగ్రహములను పగుల గొట్టిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానము చేసి మదీనా చేరుకున్న తరువాత వారి ఒంటె బనూ అదీ గృహము వద్దకు చేరుకొనెను. అప్పుడు హజ్రత్ సులీత్ బిన్ ఖైస్ అబూసులీత్, అసీరహ్ బిన్ అబూ ఖ్వారిజ హుజూర్ గారి ఒంటెను ఆపుటకు ప్రయత్నించిరి. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా ఒంటెను వీడుము! ఇప్పుడది దైవాదేశము ప్రకారం నడుస్తున్నది. అల్లాహ్ తాలా కోరినచోట ఇది స్వయముగా కూర్చొనును. హజ్రత్ సులీత్ (రజి) బదర్‌తోపాటు ఇతర యుద్ధాలన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. హజ్రత్ ఉమర్ ఖిలాఫత్ కాలములో జిస్ర్ బిన్ ఉబైద్ యుద్ధములో హిజ్రి 14వ సంవ్సతరము వీరు అమరులైరి.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 388, సులీత్ బిన్ ఖైసత్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియతు బెహరూత్ 1990)(సీరత్ అబ్నే హష్షామ్ పుట 229 బాబ్ హిజ్రత్ (రసూల్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచురణ దారు ఇబ్నే హజమ్ బెహరూత్ 2009)

హజ్రత్ ముజజ్జర్ బిన్ జియాద్ అను మరొక అనుచరుడు గలరు. ఉహద్ యుద్ధములో వీరు మృతిచెందిరి. వారి ఉర్ఫ్ ముజజ్జర్. అనగా లావు శరీరము గలవ్యక్తి. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముజజ్జర్ ను ఆకిల్ బిన్ బకీర్‌నకు సోదరులుగా చేసిరి. మరొకచోట రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముజజ్జర్ మరియు అకాశ బిన్ మిహ్‌సన్‌లను సోదరులుగా చేసిరి. హజ్రత్ ముజర్ బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 417, అల్ ముజ్జర్ బిన్ జియాద్ (రజి)ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియతు బెహరూత్ 1990)

ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా తెలిపెను. అబూబఖ్తరీని హతమార్చవద్దని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఎందుకనగా అతడు మక్కాలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇబ్బంది పెట్టకుండా ప్రజలను అడ్డుకున్నాడు. పైగా అతడు కూడ ఏనాడు, ఏ విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఇబ్బంది కల్గించలేదు. పైగా వారు బనూ హాషిమ్ మరియు బనీ ముతలబ్‌కు వ్యతిరేకముగా చేసిన తీర్మానాన్ని తీవ్రముగా ఖండించిన వారిలో వీరు ఒకరు. హజ్రత్ ముజజ్జర్ అబూ బఖ్తరీని కలిసి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మిమ్ములను హతమార్చకూడదని ఆదేశించారని అతనికి తెల్పిరి. ఆ సమయంలో అబూ బఖ్తరితో పాటు ఒక మిత్రుడు కూడ ఉండెను. అతడు వారితో మక్కా నుండి కలసి బయలుదేరిరి. అతని పేరు జునదతు బిన్ ములైహా. బనూ లైస్ వర్గమునకు చెందినవాడు. అబూబఖ్తరి అసలు పేరు ఆస్. అతడు హజ్రత్ ముజజ్జర్ (రజి)తో నా మిత్రుని గూర్చి ఏ విధమైన ఆదేశము గలదని ప్రశ్నించెను. అందుకు ముజజ్జర్ (రజి) ఎలాంటి ఆదేశము లేదని సమాధానమిచ్చిరి. దేవునిపై ప్రామాణం చేసి చెబుతున్నాము మేము అతనిని విడిచి పెట్టము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం మిమ్ములనే హతమార్చకూడదని ఆదేశించారని మరల తెల్పిరి. అందుకు అతడు ఒకవేళ మరణించదలచినచో ఇరువురం కలసి మరణించెదము. నేను నా ప్రాణము కొరకు నా మిత్రున్ని వదిలి వేశానని మక్కాకు చెందిన మహిళలు చెప్పుకోవడం నేను భరించలేనని తెలుపెను. ఆ విధముగా వారివురు కలసి పోరాడిరి. ఆ పోరాటంలో హజ్రత్ ముజజ్జర్ (రజి) వారిని హతమార్చరి. హజ్రత్ ముజజ్జర్ (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని ఈ విధముగా విన్నవించుకొనిరి. నిన్ను సత్యముతో అవతరింపజేసిన ఆ దేవునిపై ప్రమాణం చేసి చెబుతున్నాను. అతనిని లొంగిపొమ్మని నేను ఎంత వేడుకున్నను అతడు నా మాట విన్నలేదు, పైగా అతడు నాతో పోరాడుటకు సిద్ధపడెను, అందువలన నేను అతనని హతమార్చను. ఒకవేళ అతడు నాకు లొంగిపోయినచో నేను అతనిని మీముందు నిలబెట్టే వాడిని.

(అసదుల్ ఘాబా, సంపుటి 5, పుట 59-60, అల్ ముజజ్జర్ బిన్ జియాద్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహరూత్)

హజ్రత్ ముజజ్జర్ (రజి) సంతానము మదీనాలో మరియు బాగ్దాద్‌లో గలదు. అబి వజ్రా ఇలా ఉల్లేఖించిరి. ఉహద్ యుద్ధములో ముగ్గురు అనుచరులను ఒకే సమాధిలో ఖననం చేయబడిన వారిలో హజ్రత్ ముజజ్జర్ బిన్ జియాద్ (రజి), నూమాన్ బిన్ మాలిక్ (రజి) అబ్దా బిన్ అస్‌హాస్ (రజి) లు గలరు.

మరి కొన్ని కథనాలలో హజ్రత్ ఉనైస బిన్తె అద్దీ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని ఇలా వేడుకొనిరి. ఓరసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నా కుమారుడు అబ్దుల్లాహ్ బదర్ యుద్ధములో పోరాడిన వాడు ఉహద్ యుద్ధములో మృతి చెందెను. నా కుమారుడిని నేను నా గృహానికి సమీపంలోనే సమాధి చేసుకోవాలని కోరుకుంటున్నాను. ఫలితముగా నాకు అతని అనుగ్రహము లభించుగాకా!. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతించిరి. ఆపై ఈ విధముగా తీర్మానించబడింది. హజ్రత్ అబ్దుల్లాహ్‌తో పాటు అతని మిత్రుడు హజ్రత్ ముజజ్జర్ ను కూడ ఒకే సమాధిలో ఖననం చేయవలెను. అలా వారి ఇరువురిని ఒకే దుప్పటిలో చుట్టి ఒంటెపై మదీనాకు పంపిరి. వారిలో అబ్దుల్లాహ్ కొంచం బక్క పలుచగా ఉండేవాడు, హజ్రత్ ముజజ్జర్ లావుగా ఉండేవాడు. మరల ఇట్లు గలదు. వారివురుఒంటేపై సమానముగా ఉండిరి. అనగా బరువు సమానముగా ఉండెను. ఒంటెపై నుండి క్రిందికి దింపునప్పుడు వారి ఇరువురి బరువు సమానముగా నుండెను. ఇది చూసిన వారు ఆశ్చర్యమునకు లోనైనిరి. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి వారి సత్కార్యములు వలన వారివురు ఒకే బరువును కల్గి ఉండునట్లు చేసినది.

(అసదుల్ ఘాబా, సంపుటి 7, పుట 31, ఉనైస బిన్తె అద్దీ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహరూత్ )

మరొక అనుచరుడు హజ్రత్ హబ్బాబ్ మున్జిర్ బిన్ జమూహ్ గలరు. వీరు హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ సమయంలో మృతి చెందిరి. హజ్రత్ హబ్బాబ్ బదర్, ఉహద్ ఖందఖ్ యుద్ధములతో పాటు ఇతర యుద్ధాలన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పోరాడిరి. ఉహద్ యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట వారుస్థిరముగా నిలబడిరి. మరణించుటకు కూడ వారు ప్రతిజ్ఞ చేసిరి.

(అసదుల్ ఘాబా, సంపుటి 1, పుట 655, హబ్బాబ్ బిన్ మున్జిర్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహరూత్ )( అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 428, హబ్బాబ్ బిన్ మున్జిర్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మితయత్ బెహరూత్ 1990)

వీరిని గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్ లో కూడ ఈ విధముగా వ్రాసిరి. ఏ ప్రాంతములోనైతే ఇస్లాం సైన్యం విడిది చేసినదో ఆ ప్రాంతం సరైనది కాదు. కావున హజ్రత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం

వద్దకు చేరి ఇలా అడిగిరి. దేవుని ఆదేశము మేరకు మీరు ఇక్కడ విడిది చేశారా? లేకా మరేదని యుద్ధ పన్నాగపు వలన ఇక్కడా విడిది చేశారా? అని ప్రశ్నించిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయములో ఎలాంటి దైవాశం అందలేదని, ఒకవేళ నీ దృష్టిలో మరేదైన ఉత్తమమైన ఆలోచన ఉన్నచో తెలియపర్చుమని సూచించిరి. అప్పుడు హజ్రత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ (రజి) ఇలా తెల్పిరి. నా దృష్టిలో ఈ ప్రాంతము సరైనది కాదు. మనము ముందుకు వెళ్ళి ఖురైష్‌లకు సమీపంలో గల నీటి చెలిమను ఆధినం చేసుకున్నచో చాలా బాగుండును. నాకు ఆ చెలిమ తెలుసును. ఆ చెలిమ యొక్క నీరు కూడ చాలా రుచికరముగా ఉండును. ఎక్కువ మోతాదులో కూడ ఉండును. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సలహాను ఇష్టపడిరి. అప్పటి వరకు ఖురైష్‌లు మట్టి దిబ్బ వెనుక గూడారాలు వేసి విడిది చేస్తున్నందున ఆ చెలిమ ఖాళిగానే ఉన్నది. వెంటనే ముసల్మానులు ముందుకు వెళ్ళి ఆ చెలిమను తమ ఆధినంలోకి తీసుకొనిరి. పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ ఆ ప్రాంతమును గూర్చి తెలుపబడింది. ఆ సమయంలో ఆ నీటి కొలనులు ఎక్కువ మోతాదులో నీటి నిలువ లేకుండెను. ముసల్మానులకు దాహం అధికముగా ఏర్పడ సాగెను. ముసల్మానులు విడిది చేసిన ప్రాంతము కూడ వారికి అనుకూలముగా లేకుండెను. ఎందుకనగా వారు విడిది చేసిన ప్రాంతమంతయు ఇసుకతో గలదు. ఆ కారణముగా వారి పాదములకు పట్టు దొరకేది కాదు. దేవుని అనుగ్రహము వలన కొద్ది మోతాదులో వర్షం కూడ కురిసింది. ఫలితముగా ముసల్మానులు నీటి కొలనులు ఏర్పాటు చేసి నీటిని జాగ్రత్త పర్చుకొనిరి. పైగా ఇసుక కూడ గట్టిపడింది. పాదాలు దిగబడకుండా ఉన్నవి. మరోవైపు ఖురైష్‌లు ఉన్న ప్రాంతం వర్షము వలన బురదగా ఏర్పడింది. వారి దాచుకున్న నీరు కూడ కొంత మెరకు కలుషితమైనది. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ పుట 356-357)

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ జిబ్రాయీల్ అలైహిస్సలాం ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించి ఇట్లనెను. హజ్రత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ ఇచ్చిన సలహా చాలా మంచిదని తెలిపెను. అందుకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ హబ్బాబ్! నీవు తెలివితో కూడిన సలహానిచ్చావని కొనియాడిరి. బదర్ యుద్ధములో ఖజ్‌రుజ్ వర్గీయుల పతాకము హజ్రత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ చేతికి ఇచ్చెను. హజ్రత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ 33 సంవత్సరముల వయస్సులో బదర్ యుద్ధములో పాల్గొనిరి.


(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 10, బదర్ యుద్ధము. ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

వీరిని గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు మరల ఇలా వ్రాసిరి. " ఖురైష్‌ల సైన్యం తమ సమీపనము వచ్చినదనే విషయం తెలియగానే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హబ్బాబ్ బిన్ మున్జిర్ అనే అనుచరుడిని శత్రుసైన్య బలం, సంఖ్యను తెలుసుకొని రమ్మని పంపుచూ ఒకవేళ శత్రువు సైన్యం సంఖ్యాపరంగా, శక్తి పరముగా ముసల్మానుల కన్న అధికముగా ఉన్నచో వెను తిరిగి వచ్చి శత్రు సైన్యం బలముగా ఉన్నదని ఆ విషయమును అందరి ముందు ప్రస్తావించకుము. ఏకాంత సమయంను గూర్చి సమాచారము నందిచుము, ఫలితముగా ముసల్మానులలో ఎలాంటి అలజడి ఏర్పడదని ఒక సూచన కూడ చేసిరి. హజ్రత్ హబ్బాబ్ ఎంతో చాటు మాటుగా శత్రు సైన్యం వద్దకు వెళ్ళి కొంత సేపటికే తిరిగి వచ్చి అక్కడి పరిస్థితులన్నింటిని గూర్చి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వివరించిరి. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ పుట 484)

యహయా బిన్ సఅది ఇలా ఉల్లేఖించిరి. ఖురైజా రోజున మరియు నజీర్ రోజున ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజల నుండి అభిప్రాయములను కోరగా హజ్రత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ నిలబడి నా దృష్టిలో మనము ఆయా ప్రాంతాల సమీపంలో విడిది చేసినచో బాగుండునని తన అభిప్రాయమును తెలియపర్చిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సలహా మెరకు నడుచుకొనిరి. హజ్రత్ ఉమర్ (రజి) గారి కాలములో వీరు మృతి చెందిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 427-428. హబ్బాబ్ బిన్ మున్జిర్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియతు బెహ్రూత్ 1990)

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత ఏర్పడిన పరిస్థితులు, వాటిని హజ్రత్ అబూబకర్ (రజి) అదుపు చేసిన విషయమును గూర్చి ఒక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ అబూబకర్ (రజి) అల్లాహ్ తాలాను పొగిడిరి. మరల ఇట్లనిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆరాధించేవారు ఖచ్చితముగా వినండి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించినారు. ఎవరైతే అల్లాహ్‌ను ఆరాధించేవారో వారు కూడ ఖచ్చితముగా వినండి అల్లాహ్ సదా సజీవుడిగా ఉండువాడు. అతడు ఎన్నడు మరణించడు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ (రజి) ఈ సూక్తిని పఠించిరి. " ఇన్నక మయ్యితున్ వ ఇన్నహుం మయ్యితూన్" అనగా మీరు కూడ మరణించెదరు, వారు కూడ మరణించెదరు. ఆ తరువాత మరల వారిట్లనిరి. వమా ముహమ్మదున్ ఇల్లా రసూలున్ ఖద్ ఖలత్ మిన్ ఖబ్‌లిహి రుసులు అఫ ఇమ్‌మాత అవ్ ఖుతిల అన్‌ఖలబుతమ్ అలా ఆఖాబికుం వమన్ యన్‌ఖలిబ్ అలా అఖిబైహి ఫలన్ యజుర్రల్లాహ షైఅన్ వసయజిజిల్లాహు షాకిరీన్ (ఆలే ఇమ్రాన్ :145). అనగా ముహమ్మద్ కేవలం ఒక ప్రవక్త నిశ్చయముగా ప్రవక్తలందరు అతని కంటే పూర్వమే మరణించిరి. అతడు మరణించినను లేఆ నిహతుడైనను మీరు మీ కాలికి బుద్ధి చెప్పి వెనుకకు మరలుదురా? వెనకకు మరలినవాడు అల్లాహ్‌కు ఎలాంటి నష్టమును కలిగించలేడు. కృతజ్ఞత బద్ధులైన వారికి అల్లాహ్ నిశ్చయముగా తగిన ప్రతి ఫలమును ప్రసాదించును.

సులైమాన్ ఇలా తెల్పిరి. ఈ ప్రసంగమును ఆలకించిన తరువాత ప్రజలు ఎంతగా రోదించిరనగా వారి ఎక్కిలు కూడాగిపోయినవి. మరల సులైమాన్ ఇట్లనిరి. బనీ సాఅద గృహములో అన్సారులు హజ్రత్ సాఅద్ బిన్ ఉబాదత్ వద్ద ఏకమయ్యారు. ఒక నాయకుడు మీలో నుండి ఎన్నుకోబడాలి, ఒక నాయకుడు మాలో నుండి ఎన్నుకోబడాలని చర్చించుకోసాగిరి. విషయం తెలిసిన వెంటనే హజ్రత్ అబూబకర్ (రజి) హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ అబూ ఉబైదత్ బిన్ జర్రాహ్ వారి వద్దకు చేరుకొనిరి. హజ్రత్ ఉమర్ మాట్లాడుటకు ప్రయత్నించగా హజ్రత్ అబూబకర్ (రజి) వారిని అడ్డుకొనిరి. హజ్రత్ ఉమర్ (రజి) ఇలా తెల్పిరి. ఆ సమయములో నేను వారిని ప్రభావితులను చేయుటకు ఎంతో శ్రేష్టమైన ప్రసంగమును సిద్దము చేసుకుంటిని, బహుశా ఆ విధముగా హజ్రత్ అబూబకర్ (రజి) ప్రసంగించలేరని నేను భావించి ప్రసంగించుటకు ముందుకు వెళ్లితిని. కాని హజ్రత్ అబూబకర్ (రజి) ఎంత శ్రేష్టముగా, ఎంతటి వైభవంతముగా ప్రసంగించినారనగా ఇతరులెవరు కూడ అంత






బాగా ప్రసంగించలేని విధముగా గలదు. వారు తమ ప్రసంగం మధ్యలోనే మేము నాయకులము, మీరు మంత్రులని తెల్పిరి. ఈ మాట విని హజ్రత్ హబ్బాబ్ మున్జిర్ మేమం ఏ మాత్రం అంగీకరించమని తెలుపెను. దేవుని పై ప్రమాణం చేసి చెబుతున్నా ఇలా ఎన్నడు జరుగదు, మేము అలా జరగనీయము. ఒక నాయకుడు మీలో నుండి ఎన్నుకోబడాలి, ఒక నాయకుడు మాలో నుండి ఎన్నుకోబడాలి. అనగా ఖురైష్‌ల నుండి ఒకరు, అన్సారుల నుండి మరొకరని వాదించెను. హజ్రత్ అబూబకర్ (రజి) మరల మేము నాయకులము, మీరు మంత్రులని ప్రకటించెను. ఎందుకనగా వంశపర్యముగా చూసినచో అరబ్ మొత్తంలో ఖురైష్‌ల వంశమే వైభవం గల వంశం. ప్రాచీన కాలం నుండి కొనసాగుచున్నందున మీరు హజ్రత్ ఉమర్ గారి లేదా హజ్రత్ అబూ ఉబైదా గారి బైఅత్ అయినా చేయమని సూచించిరి. అందుకు హజ్రత్ ఉమర్ (రజి) అలా కాదు మేము నీ బైఅత్ చేయుదుమని తెలుపెను. ఎందుకనగా మీరే మా నాయకులు. మా అందరి కన్న గొప్పవాడివి. మా కన్న ఎక్కువగా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మిమ్ములను ప్రేమించేవారు. ఇలా ప్రసంగించిన వెంటనే హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ అబూబకర్ (రజి) చేతిని పట్టుకొని వారి బైఅత్ చేసిరి. ప్రజలు కూడ వారి బైఅత్ చేయసాగిరి. ఆ తరువాత వెను వెంటనే అందరు బైఅత్ చేసిరి. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబ్ అన్నబియ్యు (స) బాబ్ ఖౌలన్నబి (స)....హదీస్ 3668)

హజ్రత్ హుబ్బాబ్ బిన్ మున్జిర్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. "హజ్రత్ జిబ్రాయిల్ అ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఈ రెండు విషయాలలో ఏ విషయమును మీరు ఇష్టపడుచున్నారని ప్రశ్నించెను. ఒకటి మీరు మీ అనుచరులతో కలసి ఈ ప్రపంచములోనే ఉండుటకు ఇష్టపడుదురా? లేకా వరములతో కూడిన స్వర్గములలో స్థిరముగా స్థిరముగా నుండు వరముల వాగ్దానములతో తమ అల్లాహ్ వైపు తిరిగి వచ్చుటను ఇష్టపడుదురా?. మీ సలహా ఏమిటని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను అడుగగా, మీరు మా దగ్గరే ఉంటూ, మాకు శత్రువుల బలహీనతలను గూర్చి ఎప్పటికప్పుడు తెలియపర్చుతూ మాకు ఎల్లవేళల సహాయసహకారములను అందించుమని మీరు మా కోసం దుఆ చేయడము మరియు ఆకాశ శుభవార్తలను అందించడం మాకు ఎక్కువ ఇష్టమని అనుచరులు సమాధానమిచ్చిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ వైపు చూస్తు నీకు ఏమైనది? నీవు ఎందుకు ఏమి మాట్లాడడం లేదని ప్రశ్నించిరి. అందుకు హజ్రత్ హబ్బాబ్ (రజి) ఓ రసూలుల్లాహ్! నీ పోషకుడు నీ కొరకు ఇష్టపడిన దానిని నీవు ఎంచుకొనుమని సమాధాన మిచ్చెను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సలహాను ఇష్టపడిరి. (అల్ ముస్తద్రికు అలల్ సహిహైయాన్, సంపుటి 3, పుట 483, కితాబుల్ ముఆరిఫతుస్సహాబా (రజి) మనాకిబుల్ హబ్బాబ్ బిన్ మున్జిర్ (రజి) హదీస్ 5803, ప్రచురణ కితాబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

మరల మరొక అనుచరుడు గలడు వారి పేరు హజ్రత్ రిఫాఅ బిన్ రాఫిఅబిన్ అజ్‌లాన్. వీరు కూడ అన్సారులలోని వారే. వీరు అమీరే ముఆవియా అధికారపు ప్రారంభ రోజులలో మృతి చెందినారు. హజ్రత్ రిఫాఅ బిన్ రాఫిఅబిన్ అజ్‌లాన్ యొక్క ఉర్ఫు అబూ ముఆజ్. వీరి తల్లి ఉమ్మే మాలిక్ బిన్త్ ఉబయ్య బిన్ సలూల్. దాంబికుల నాయకుడైన అబ్దుల్లా బిన్ ఉబయ్య బిన్ సలూల్ చెల్లలు. హజ్రత్ రిఫాఅ బిన్ రాఫిఅబిన్ అజ్‌లాన్ వీరు బైఅత్ ఉఖ్బా ఊలాలో కూడ పాల్గొనిరి. బదర్, ఉహద్, ఖన్దఖ్, బైఅత్ రిజ్వాన్ మొ॥ అన్ని యుద్ధాలలో వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పోరాడిరి. వీరికి ఇరువురు సోదరులు ఒకరు ఖల్లాద్ బిన్ రాఫిఅ, మరొకరు మాలిక్ బిన్ రాఫిఅ. వీరు కూడ బదర్ యుద్ధములో పాల్గొనిరి.

(అసదుల్ ఘాబా, సంపుటి2, పుట 279, రఫాఅ బిన్ రాఫిఅ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్‌రూత్) (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 447, రఫాఅ బిన్ రాఫిఅ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్ ముఆజ్ తన తండ్రి రఫాఅ బిన్ రాఫిఅతో ఇలా తెల్పిరి. వీరి తండ్రి అనగా రఫాఅ బిన్ రాఫిఅ బదర్ యుద్ధములో పాల్గొన్న అనుచరులలో ఒకరు. వారిట్లనిరి. జిబ్రాయిల్ నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ముసల్మానులలో బదర్ యుద్ధములో పాల్గొన్న వారికి ఏ స్థానమును కేటాయిస్తున్నారని ప్రశ్నించిరి. అందరి కన్న ఉత్తములు అని లేదా ఇలాంటి మరేదైన పదాలను ఉచ్చరించి సమాధానమిచ్చిరి. అందుకు జిబ్రాయిల్ ఇలా తెలుపెను. బదర్ యుద్ధములో పాల్గొన్న దేవదూతలు కూడ శ్రేష్ఠమైన వారే. ఇది బుఖారి ఉల్లేఖనం. (సహి బుఖారి, కితాబుల్ మఘాజి, .... హదీస్ 3992)

దేవదూతలు ఏవిధముగా యుద్ధములో పాల్గొన్నాయి. హజ్రత్ సయ్యద్ జైనుల్ ఆబిదీన్ షా గారు అనగా బుఖారి గ్రంధమునకు విశ్లేషణలు వ్రాసినవారు దేవదూతలు ఏ విధముగా యుద్ధములో పాల్గొన్నాయో తెల్పుచూ ఈ విధముగా వ్రాసిరి. " అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలిపెను. ఇజ్ యూహి రబ్బుక ఇలల్ మలాఇకతి అన్ని మఅకుం ఫసబ్బితూ ల్లజీన ఆమనూ స నుల్కి ఫి ఖులూబిల్లజీనా కఫరూ రుఅబ ఫజ్‌రిబూ ఫౌఖల్ అలనాకి వజ్‌రిబూ మిన్ హుం కుల్ల బనానిన్. (అల్ ఇన్‌ఫాల్: 13) అనగా ఆ సమయవలో నీ ప్రభువు దేవదూతలకు కూడ దైవవాణిని అందించెను. నేను మీ వెంట ఉన్నాను. కావున విశ్వాసుల పాదములను పటిష్టము చేయుము. నేను అవిశ్వాసుల హృదయాలలో భయమును కల్గించెదను. కావున ఓ విశ్వాసులారా! మీరు వారి తలలను నరుకుతూ పొమ్ము. వారి అవయవాలను తెగతెంపులు చేసుకుంటు వెళ్ళుము. మెడలపై దాడి చేయుము, వీపులపై దాడి చేయుము, వారి అవయవాలన్నింటిపై దాడి చేయుము అని అనగా పూర్తి శక్తినంతటిని కూడగట్టుకొని యుద్ధం చేయుము. అందులో గాయపు గుర్తులు నిబంధన కల్గి ఉన్నవి. దీనిని పోలిన మరొ రెండు మూడు కథనములు గలవు. వాటిని గూర్చి షా గారిట్లు తెల్పిరి. దేవదూతల ప్రస్తావన మరియు వాటి దృశ్యం గల ఈ క్రింది భాగము యొక్క అర్థం కేవలం దివ్య స్వప్నంలో కనిపించుటయే. దేవదూతలు ఏ విధముగా యుద్ధములు చేయునో ఆ విధముగానే ఇక్కడ యుద్ధాలు చేసినట్లు పేర్కొనబడడం జరిగింది. అంతేగాని ఖడ్గాలతో, బల్లెములతో కాదు. వాటి దర్శనం ఆత్మపరమైన కంటికే మాత్రమే సాధ్యము గాని, ఈ శారీరక కంటికి సాధ్యం కాదు. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులు కూడ వీక్షించిరి. అదే విధముగా దైవజనులు కూడ వారిని దర్శిస్తారు. దేవదూతలు చేయు యుద్ధం వారి ఆధినంలోనే ఉండును. ఖురైష్‌లు కోపమునకు గురై తమను తాము నిగ్రహించుకోలేక పోయిరి. ఈ విధముగానే ఇతర యుద్ధాలలో జరిగినది.

ఈ సందర్భముగా నేను మీకు ఒక సంఘటనను వివరించదలచితినని, అమ్మార్ బిన్ యాసిర్‌ను హత్య చేసిన వారు ద్రోహుల వర్గమని అ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్నట్లు నేను విన్నానని హజ్రత్ అమర్ బిన్ ఆస్ తెల్పిరి. హజ్రత్ అమీర్ ముఆవియా సైన్యము హజ్రత్ అమ్మార్‌ను హత్య చేసెను. ఈ విషయమును గురించి కొందరిట్లు ప్రశ్నిస్తారు. వీరు ద్రోహుల వర్గమైనప్పుడు ఇంత గౌరవముగా వీరినెందుకు గుర్తు చేస్తారు. హజ్రత్ ముఆవియాకు జమాఅత్ సాహిత్యములో ఒక ప్రత్యేక స్థానము గలదు. మొదటి విషయమేమనగా అనుచరులకు ఒక స్థాయి గలదు. ఎవరు క్షమించబడుతారో, ఎవరు శిక్షించబడుతారో చెప్పే అర్హత మనకు లేదు. అబూజుహాతో ఒక కథనము ఇలా గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఉత్తమ శిష్యులలో ఒకరు అమర్ బిన్ షర్‌హబీల్ అబూమైసరహ్ కూడ ఉండిరి. వారు స్వప్నములో ఇట్లు చూసిరి. ఒక సశ్యశ్యామలమైన తోట గలదు. అందులో కొన్ని గుడారాలు గలవు. వాటిలో హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ ఉన్నారు. వారిలో జుల్‌ఖలా కూడ ఉండిరి. ఇదేలా జరిగినదని అబూమైసర అడిగిరి. మీరు పరస్పరం జగడమాడి యుద్ధము చేసిరి. అల్లాహ్ తాలా అతి క్షమాగుణ ప్రపూర్ణుడని విశ్వసించినట్లు, అందుకే వారు అక్కడ ఏకమైనట్లు తెలుపబడింది. కావున ఇలాంటి విషయాలను అల్లాహ్‌కే వదిలి వేయాలి. ఈ విషయములు, విభేదాలకు తమ హృదయములలో స్థానమిచ్చుట మన పని కాదు. ఇందుకే ముస్లిములలో విభేదమేర్పడినది. దీని ఫలితము నేడు మనము చూస్తున్నాము.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

(2వ పేజి తరువాత)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: "ఇన్నల్ హసనాత్ యుజ్‌హిబ్‌నల్ సయ్యిఆతి" (హూద్ 115) అనగా మంచి పనులు లేదా నమాజ్‌లు పాపములను దూరం చేయును. మరొక చోట ఇలా గలదు. నమాజ్ అసభ్యతల నుండి కాపాడును. కాని కొందరు నమాజ్‌లు చేస్తున్నప్పటికి దుష్కార్యములు చేయుటను మనము చూస్తుంటాము. దీనికి సమాధానమేమనగా, వారు మనస్పూర్తిగా, భక్తి శ్రద్ధలతో నమాజ్‌లు చదవడం లేదు. (దాని వాస్తవికతను గుర్తించడం లేదు) ఇటువంటి వారు కేవలం సాంప్రదాయము ప్రకారము మాత్రమే లేదా అలవాటుగా వంగడం మరియు నిలబబడం చేస్తుంటారు. వారి ఆత్మ మరణించింది..... కూర్చొవడం, నిలబడడం, ముగించడం నమాజ్ కాదు. నమాజ్ అంటే ఒక మాధుర్యం మరియు అభిరుచి. సారము కల్గిన ఒకదుఆ. (ఇలా చేయు నమాజ్‌లే ఉత్తమమైనవి).

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 162-164)

నమాజ్‌లలో స్థిరత్వమును మరియు నిరంతరమును పాటించుట ఒక ముఖ్య పని. (అంశము) అల్లాహ్ తాలా ప్రవక్తను నమాజ్ స్థాపించమని ఆజ్ఞాపించాడు. మరియు ఇదే మీ కుటుంబానికి ఆజ్ఞాపించి దీనిపై స్థిరత్వముతో నిలబడమని ఆదేశించాడు. కావున అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ కరీమ్‌లో ఈ విధముగా ఆజ్ఞాపిస్తున్నాడు. " వ అముర్ అహ్‌లక వస్సలాతివస్‌బిత్ బిర్ అలైహా" అనగా మీ కుటుంబ సభ్యులకు నమాజ్ చేయమని ఆజ్ఞాపించుము. మరియు దానిపై స్థిరముగా అమలు చెయ్యుము. నమాజ్‌లలో నిరంతరతను పాటించేవారికి ఒకరోజు తప్పకుండా నమాజ్ యొక్క మాధుర్యమును మరియు సంతృప్తిని పొందగలుగుతారు. ఈ నిరంతరతే వారి సంస్కరణకు దారి తీస్తుంది. కావున సయ్యిదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బిన్‌స్రిహిల్ అజీజ్ ఇట్లు తెల్పినారు:

" కావున ముందుగా నమాజ్ సల్పుటను తప్పకుండా అలవాటు చేసుకోవలెను. తమను తాము నమాజ్‌లను వదులని వారిగా చేసుకొనుట కూడ అనివార్యము. నమాజ్‌లలో మానవునికి బాహ్యముగా లాభము చేకూరిన, చేకూరకున్నను వాటిని ఎట్టి పరిస్థితులలో వదలకూడదు. సల్పుతూనే ఉండాలి. ఎందుకనగా నమాజ్‌లు విధిగావించబడినవి. కావున నేను ఎల్లవేళల అల్లాహ్ తాలా వైపు మ్రొగ్గుతానని మరియు ప్రతి అవసరములోనే అతడినే ఆశ్రయిస్తాననే దృష్టితో నమాజ్‌లను అలవాటు చేసుకోవటం అనివార్యము. ఈ నిలకడే నిరంతరం మనలో ఉంటే నమాజ్‌ల హక్కులు చెల్లించే సమయము కూడ తప్పకుండా వస్తుంది. మరియు నమాజ్‌ల్లో మాధుర్యం రావటము మొదలవుతుంది. కొందరిని కొన్ని సార్లు ప్రశ్నించినప్పుడు మేము నమాజ్ చేయుటకు ప్రయత్నిస్తున్నాము, కాని నిర్లక్ష్యము వలన చేయలేక పోవుచున్నామని సమాధానమిస్తుంటారు. నమాజ్‌ల విశిష్టతలు తెలియనప్పుడే నిర్లక్ష్యము ఆవహిస్తుంది.

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 6-7)

మానవుడు అన్యులకు అధిక ప్రాధాన్యతనిస్తుంటాడు. అలాకానిచో ఒకవేళ అల్లాహ్‌పై సంపూర్ణ విశ్వాసమున్నచో అలసత్వం ఎలా కల్గుతుంది. కావున నేటి ప్రపంచ పరిస్థితులు, దాని చెడు ప్రభావముల నుండి తమను తాము రక్షించుకోవడమే గాకా మన సంతానాన్ని కూడ కాపాడుకునేందుకు అల్లాహ్ తాలా పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబర్చుతూ అతని ముందు మ్రోకరిల్లుట చాలా అత్యవసరము. అల్లాహ్ తాలా వైపు మ్రొగ్గు చూపెందుకు ఉత్తమ మార్గము కేవలం నమాజ్‌లే అని అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు నేటి యుగపురుషులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాము మనకు సూచించినారు. కావున అట్టి నమాజ్‌లను కాపాడుకోవాలని కూడ తెల్పినారు.

(ఖుత్బా జుమా, జనవరి 20, 2017)

కావున మనము స్వయముగా మరియు మన వారసులను పాపపు పనుల నుండి రక్షించుకొనుటకు దుష్కార్యముల నుండి పవిత్రముగా ఉంచుకోవాలంటే నమాజ్‌లను కాపాడుకోవాలి. నిలకడగా ఉండాలి. మనం నమాజ్‌లను నిలకడగా క్రమంగా చేస్తుంటే మన పిల్లల్లోను ఆ రక్తమే స్ఫూర్తిగామారి వారుకూడ నమాజ్‌లను నిలకడగా చేస్తుంటారు. నమాజ్‌లను తమ తల్లిదండ్రులను రక్షించుకొన్నట్లుగా తాము కూడ రక్షించుకోవాలని భావిస్తుంటారు. ఈ భావన వారిలో పెంపొందినప్పుడు కలిగినప్పుడు తల్లిదండ్రులు పాశ్చత్య సమాజ దురలవాట్లను, దుష్కార్యములను గూర్చి చింతించవలసిన అవసరం ఏర్పడదు. తమ పిల్లలు చెడిపోకూడదని ప్రతి తల్లిదండ్రలు భావిస్తుంటారు. దుఆల కొరకు వ్రాస్తుంటారు. దుఆలు చేయమని విజ్ఞప్తులు చేస్తుంటారు. వారు కూడ స్వయముగా దుఆలు చేస్తుంటారు. లేదా చేయుటకు ప్రయత్నిస్తుంటారు. ఒకవేళ తమ పిల్లలను ఈ దుష్కార్యముల నుండి దురలవాట్లనుండి కాపాడుకోవాలంటే ముందుగా నిరంతరతను తీసుకరావడానికి ప్రయత్నించాలి. ఎందుకంటే అల్లాహ్ తాలా వాగ్దానం ప్రకారం ఈ నమాజ్ మాత్రమే నేటి పాప కార్యముల నుండి రక్షిస్తుంది.

ఈ విషయమునే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. " ఇన్నస్సలాత తన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కర్" ( అన్కబూత్ : 46) అనగా నిశ్చయముగా నమాజ్ దుష్కార్యముల నుండి, దురలవాట్లనుండి అడ్డుకొంటుంది. నమాజ్‌లను కాపాడుకోవడం వల్ల అల్లాహ్ తాలా తన వాగ్దానము ప్రకారం దుష్కార్యములను, దుశ్చర్యలనుండి కాపాడి వారిని సత్ప్రవర్తనల వైపు , దైవభీతిపై నిలిపి సుస్థిరతను కల్పించే భరోసను ఇస్తున్నాడు. పవిత్రుల్లో స్థానాన్ని ప్రసాదిస్తాను. వారికి నా బహుమతులను అందిస్తాను. కావున ఈ జల్సా రోజుల్లో మీరు చేయవలసిన ప్రతిజ్ఞ ఏమనగా నమాజుల్లో తమ బలహీనతలను దూరం చేసుకొని వాటిపై నిలకడను ప్రదర్శించెందుకు ప్రయత్నం చేయాలి.

(ఖుత్బాతే మస్రూర్ సంపుటి 3, పుట 372-373)

(రాబోవు శీర్షికలో చదువగలరు)


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

(12 వ పేజి తరువాత చదువుము. )

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించుటకు కొన్ని రోజుల ముందు ముసల్మా కజ్జాబ్ మదీనా పరిసర ప్రాంతాలకు వచ్చి అక్కడి ప్రజలతో " ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తన తదనంతరం నన్ను పాలకునిగా నియమించునని హామి ఇచ్చినచో నేను వారి విధేయతను స్వీకరించెదనని" తెలుపెను. ఆ సమయములో అతనితో ఒక పెద్ద సమూహముండెను. అతని జాతి అరబ్ జాతుల కంటే సంఖ్యా పరంగా పెద్ద జాతి. అతడు మదీనా చేరుకున్నాడనే విషయం తెలియగానే హుజూర్ (స) అతని వద్దకు వెళ్ళిరి. ఆ సమయంలో హుజూర్ (స) వెంట సాబిత్ బిన్ ఖైస్ బిన్ షమాన్ ఉండిరి. మరియు హుజూర్ (స) గారి చేతిలో ఒక ఖర్జూర కొమ్మ ఉండెను. హుజూర్ (స) ఆ సమూహము వద్దకు చేరుకొని ముసల్మా కజ్జాబ్ ముందు నిలబడి, అతనితో ఈ విధముగా సంబోధించిరి. నీవు ప్రజలతో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తన తరువాత నన్ను తన ఉత్తరాధిగా ప్రకటించినచో నేను వారిని అనుసరించుటకు సిద్ధమని అన్నావా?. కాని నేను నీకు తెల్పు వాస్తవమేమనగా అల్లాహ్ ఆదేశించనిదే నేను నా చేతిలో ఉన్న ఈ ఖర్జూర కొమ్మను కూడ నీకు ఇచ్చుటకు సిద్ధముగా లేను. అల్లాహ్ విధించినట్లే నీ అంతము ఉండును. ఒకవేళ నీవు మడమ తిప్పి పోయినచో అల్లాహ్ తాలా నీ పాదాలను కోసివేయును. నీ అంతమును గూర్చి అల్లాహ్ నాకు చూపినట్లే నీపట్ల జరుగునని నాకు తెలియుచున్నది. మరల ఇట్లనిరి. నేను వెళ్ళుచున్నాను. నాతో నీవు ఏమి మాట్లాడాలని ఇక్కడికి వచ్చావో ఈ విషయమును సాబిత్ బిన్ ఖైస్ బిన్ షమాన్‌కు తెలుపుము అని హెచ్చరించి హుజూర్ (స) అక్కడి నుండి తిరిగి వచ్చిరి. ఆ సమయంలో హుజూర్ (స) కు తోడుగా హజ్రత్ అబూహురైరహ్ (రజి) కూడ ఉండిరి. మార్గమధ్యలో హుజూర్ (స) ను ఒకరిలా అడిగిరి. ఓ రసూలుల్లాహ్! అల్లాహ్ నాకు చూపినట్లే నీ విషయములో జరుగునని మీరు ఎందుకన్నారు?. అందుకు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానమిచ్చిరి. నా చేతిలో రెండు కడియాలు ఉన్నట్లు నేను దివ్యస్వప్నములో చూసితిని, కాని నాకు ఆ రెండు కడియాలు ఏ మాత్రం ఇష్టం లేదు. అంతలోనే వాటిపై ఊదాలని నాకు ఆ స్వప్నములోనే తెలుపడం జరిగింది. కావున నేను వాటిపై ఊదగా అవి ఎగిరిపోయినవి. వీటి వలన నేను నా తరువాత ఇద్దరు అసత్య ప్రకటణదారలు వచ్చెదరని నేను భావించితిని.

(బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ ఖిస్సతుల్ అస్వదుల్ అన్సీ).

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం జీవితపు చివరి రోజులకు సంబంధించిన ఘటణ ఇది. అరబ్‌లోనే అతి పెద్ద జాతిగా చెప్పుకోబడే జాతివారే హుజూర్ (స) విధేయతను స్వీకరించుటకు సిద్ధముగా ఉండిరి. కేవలం వారి జాతి నాయకున్ని రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ తదనంతరం తమ ఉత్తరాధికారిగా నియమించాలనే ఒకే ఒక్క నిబంధనను వారు నియమించారు. ఒకవేళ ఆ సమయములో రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మనస్సులో తమ ఆత్మాభిమానపు మరియు గౌరవపు ఆకాంక్ష ఉండి, తమకు మగ సంతానము లేదని భావించి అరబ్బులందని ఐక్యమత్యం చేయాలని భావించిన హుజూర్ (స) తమ తరువాత నాయకత్వ బాధ్యతల ఆశజూపి వారిని సంఘటితము చేయుటకు అవకాశంను కల్పించేవారు. కాని వాస్తవానికి ఏ చిన్న వస్తువును కూడ తమది కాదని భావించిన హుజూర్ (స) ఆ సమయంలో అంతపెద్ద ఇస్లాం ప్రభుత్వమును తమదని ఎలా భావించెదరని, వారి కోరిక ప్రకారం నడుచుకొందురని ఎలా ఆలోచించగలము. హుజూర్ (స) దృష్టిలో ఇస్లాం ప్రభుత్వం కేవలం అల్లాహ్ తాలా యొక్క న్యాసము. ఆ న్యాసమును యదావిధిగా అల్లాహ్‌కే అప్పగించడం సమంజసం. తరువాత అతడు కొరుకున్న వారికే ఆ బాధ్యతను అప్పగించును. అందుకే హుజూర్ (స) ముసల్మా కజ్జాబ్ ప్రతిపాదనను నిర్ద్వందముగా త్రోసిపుచ్చుతూ ఇట్లనిరి. రాజరికపు మాట దేవుడెరుగు. నీకు నేను నా చేతిలో ఉన్న ఖర్జూర కొమ్మను కూడ అల్లాహ్ ఆదేశము లేనిదే నీకు ఇచ్చుటకు సిద్ధముగా లేనని సమాధానమిచ్చిరి.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌ను ఎప్పుడు గుర్తు చేసుకున్న వారి మనస్సులో ఉత్తేజము పుట్టుకొచ్చేది. ఆ సమయములో వారి శరీర అంతరంగికముగాను, బాహ్యముగా అల్లాహ్ ప్రేమ పూర్తిగా ఆవహించుచున్నట్లు స్పష్టముగా కనిపించును. అల్లాహ్ ఆరాధనలో ఎంతగా నిరాడంబరత పాటించేవారనగా, మస్జిద్‌లో నేల చదునుగా లేని, జానిమాజ్ కూడ లేని చోట కూడ వారు ప్రార్థన చేసేవారు. ఇతరులకు చేయించేవారు. అనేక సందర్భాలలో వర్షము వలన పైకప్పు నుండి నీళ్ళు కారుచుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బురద నీటితో తడిసిపోయేది. అయినను వారు ప్రార్థనలలో నిమగ్నమై ఉండేవారు. తమ శరీరమును గాని, దుస్తువులను గాని కాపాడుకొనుటకు ప్రార్థన మధ్యలో నుండే మరొక చోటుకు కదలడం గాని, ప్రార్థనను విరమించుకోవడం గాని చేసేవారు కాదు. (బుఖారి కితాబుస్సౌమ్ బాబ్ ఫజల్ లైలతుల్ ఖద్రి.)

తమ అనుచరుల ప్రార్థనల పట్ల కూడ వారు శ్రద్ధ వహించేవారు. చాలా పుణ్య, పవిత్ర గుణములు గల హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి)ను గూర్చి ఒక సందర్భమున వారిట్లనిరి. తహజ్జుద్ ప్రార్థన కూడ క్రమం తప్పకుండా చదివినచో అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ఎంతో ఉత్తముడనబడునో!.

(ముస్లిం కితాబుల్ ఫజాయిలుస్సహాబాహ్)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కు ఈ విషయము తెలిసినప్పుడు ఆ రోజు నుండి తహజ్జుద్ ప్రార్థన క్రమం తప్పకుండా చదవడం ప్రారంభించిరి. చరిత్రానుసారం మరొక సందర్భమున రాత్రి తమ అల్లుడు హజ్రత్ అలి(రజి), తమ కుమార్తే హజ్రత్ ఫాతిమా (రజి) నివాసమునకు వెళ్ళి, మీరు తహజ్జుద్ ప్రార్థన (అనగా మధ్య రాత్రి నిద్ర లేచి సల్పునట్టి ప్రార్థన) చేయుదురా? అని ప్రశ్నించిరి. అందుకు హజ్రత్ అలి (రజి) ఓ రసూలుల్లాహ్! చదువుటకు మేము ప్రయత్నించెదము. కాని కొన్ని కొన్ని సార్లు మేము నిద్ర లేవనిచో చదువలేక పోవుచుంటిమని సమాధానమిచ్చిరి. క్రమం తప్పకుండా తహజ్జుద్ నమాజ్ సల్పమని వారిని ఆదేశించి అక్కడి నుండి లేచి ఇంటికి తిరిగి వస్తూ మార్గ మధ్యలో పదే పదే ఈ పదములను ఉచ్చరించసాగిరి. **వకానల్ ఇన్‌సాను అక్సర షైఇన్ జిదల్** . (బుఖారి కితాబుల్ కుసూఫ్ బాబ్ తహజ్జుద్ ఫిల్లైల్)

ఇది పవిత్ర ఖుర్‌ఆన్. ఆధ్యాయము అల్ కాఫ్ సూక్తి 55, దీని భావమేమనగా మానవడు తన తప్పిదమును తరుచుగా అంగీకరించక, వివిధ సాకులను చూపి తమ తప్పిదములను కప్పిపుచ్చుకొనును. అనగా హజ్రత్ అలి(రజి) , హజ్రత్ ఫాతిమా (రజి) తమ తప్పును అంగీకరించకుండా మేము నిద్ర లేచుట అల్లాహ్‌కు ఇష్టములేనప్పుడు పడుకోనే ఉండేవారమని ఎందుకు సమాధానమిచ్చినారు, తమ తప్పును అల్లాహ్‌పై ఎందుకు నెట్టినారని బాధపడేవారు.

అల్లాహ్ పట్ల రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు అమితముగా ప్రేమానురాములు ఉండేవి. అందుకే వారు (స) ప్రార్థనలలో ప్రదర్శనను, ఆడంబరమును తీవ్రముగా వ్యతిరేకించేవారు. అల్లాహ్ మానవునికి అందించిన శక్తులను సద్వినియోగం చేసుకొనుటయేనిజమైన

ఆరాధన అనేది వారి (స) సూత్రము. కన్నులున్నప్పుడు కన్నులను మూసుకొని నమాజ్ చదవడం లేదా కన్నులను తీసివేయించుకోవడం వంటి చర్యలు ఆరాధనలో భాగములు గాకపోగా అవమానమనబడును. చూపుల దుర్వినియోగము పాపము. ఒక శాస్త్ర చికిత్స ద్వారా చెవుల వినికిడి శక్తిని తీసివేయించుకున్నచో దైవమును కించపర్చినట్లు అగును. కాని ప్రజల చాడీలు, నిందారోపణలు వినుట పాపమనబడును. ఆహారమును వదిలివేయుట, ఆత్మహత్యలు చేసుకోవడం వంటి చర్యలు కూడ దైవాన్ని కించపర్చినట్లే అగును. కాని భోజనములోనే నిమగ్నమగుట, నిషేధిత, అసమంజస పదార్థములను భుజించుట నేరమే అగును. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచములో ప్రవేశపెట్టిన ఇదొక వైభవోపేత సంకేతము. ఇంతకుముందు ఏ సందేశహరుడు దీనిని ప్రవేశపెట్టలేదు. సహజ శక్తులను సద్వినియోగపర్చుకోవడమే సద్గుణములు. సహజ శక్తులను దుర్వినియోగపర్చుకొనుటయే అవివేకము. వాటిని నిషేధిత కార్యములలో వినియోగించుటయే పాపము. వాటి సరైన ఉపయోగమే పుణ్యము. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత కర్మల సారాంశమిదే.

హజ్రత్ ఆయిషా (రజి) హుజూర్ (స)ను గూర్చి ఇట్లు తెల్పిరి. “రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములోని సులభ మార్గాలలో దుష్కార్యములు జరుగుటకు అవకాశము లేనప్పుడు వారి ఎదుట గల రెండు మార్గాలలో వారు (స) అధికముగా సులభ మార్గములనే ఎంచుకొనే వారు. ఒకవేళ దుష్కార్యములకు అవకాశములున్నచో అట్టి మార్గముల నుండి వారు దూరముండేవారు. ఇది ఎంతో ఉన్నతమైన నడవడిక. ప్రపంచమును మోసగించుటకు అనవసరముగా పలువురు తమను తాము కష్టములకు, బాధలకు గురి చేసుకొందురు. వారు ఆ కష్టములను, బాధలను అల్లాహ్ కొరకు ఎంచుకున్నవి కావు. ఒకవేళ అల్లాహ్ కొరకు ఎంచుకున్నచో అల్లాహ్ ఎన్నడు ఏ కార్యమును వృధాగా పోనివ్వడు. వారిలో నిజమైన సత్కార్య లక్షణము తక్కువగా ఉన్నందులకే వారు అసత్య కార్యముల ద్వారా ప్రపంచమును ప్రభావితం చేయాలనుకుంటారు. తమ లోపములను కప్పిపుచ్చుటకై ప్రజల కన్నులలో మట్టి కొట్టెదరు. కాని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధ్యేయం అల్లాహ్ సంతోషము, నిజమైన పుణ్యము పొందుటయే. వారికి ఇటువంటి ఆడంబర, దర్పపూరిత కార్యములు చేయవలసిన అవసరమే ఉండదు. ప్రపంచము వారిని తప్పుగా భావించుకొన్నను, మంచివారని కొనియాడినను వారు (స) వాటిని పట్టించుకునేవారు కాదు. నా అల్లాహ్ నన్నెట్లు భావించుచున్నాడు, నా అంతరాత్మ నన్నెట్లు పొందునని మాత్రమే వారు చూసుకునేవారు. ఇట్టి విషయంలో అల్లాహ్ , తమ మనస్సాక్షి, ప్రజలు సాక్ష్యమిచ్చినచో వారందరికి కృతజ్ఞులుగా ఉండేవారు. ఒకవేళ ప్రజలు చెడుగా భావించినచో వారి తప్పిదముపై విచారము వ్యక్తం చేసేవారు. అంతేగాని అట్టివారి అభిప్రాయమునకు ఎలాంటి ప్రాధాన్యతనిచ్చేవారు కాదు.

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పిస్తూ వారికి తారసపడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***“అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం”***

**మానవాళితో రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వ్యవహరించు విధానం:-**

రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం శ్రీమతుల పట్ల ప్రేమ పూర్వకముగా, న్యాయముగా వ్యవహరించేవారు. కొన్ని సందర్భాలలో భార్యలు కఠినముగా ప్రవర్తించినను వారు చిరునవ్వుతో దాటవేసేవారు. ఒక రోజు హజ్రత్ ఆయిషా (రజి) తో హుజూర్ (స) ఇట్లనిరి. ఓ ఆయిషా! నా మీద నీకు కోపమున్నప్పుడు నాకు ఇట్టే తెలిసిపోతుందనిరి. అప్పుడు మీకెట్లు తెలిసిపోవుతుందని హజ్రత్ ఆయిషా (రజి) ప్రశ్నించిరి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా సమాధానమిచ్చిరి. నీవు నాతో సంతోషముగా ఉన్నప్పుడు ప్రమాణం చేయవలసి వచ్చినచో “ముహమ్మద్ పోషకుని ప్రమాణముగా” అని ప్రమాణము చేయుదువు. ఒకవేళ కోపముగా ఉన్న సమయములో ప్రమాణము చేయవలసి వచ్చినచో “ ఇబ్రాహీం పోషకుని ప్రమాణముగా” అని ప్రమాణము చేయుదువు. ఈ విషయము తెలుసుకున్న హజ్రత్ ఆయిషా(రజి) నవ్వుచూ మీరు చెప్పినదే నిజమేనని దృవికరించిరి.

(బుఖారి కితాబున్నికాహ్ బాబ్ ఘైరతున్నిసా వవజదహున్న)

హుజూర్ (స) కొరకు అన్ని రకాల త్యాగాలు చేసిన వారి ప్రథమ శ్రీమతి హజ్రత్ ఖదీజా (రజి) మృతి చెందిన తరువాత యుక్త వయస్సు గల మహిళలతో హుజూర్ (స) గారి వివాహము జరిగెను. అయినా కూడ వారు (స) హజ్రత్ ఖదీజా (రజి) తో గల అనుబంధమును ఎన్నడు మరిచిపోలేదు. హజ్రత్ ఖదీజా (రజి) స్నేహితురాళ్లు ఎవరైన వచ్చినచో వారిని స్వాగతించుటకు నిలబడేవారు.

(ముస్లిం బాబ్ ఫజాఇలఎ ఖదీజా రజియల్లాహు అన్హా)

హజ్రత్ ఖదీజా (రజి) చేతితో చేసిన ఏ వస్తువైన వారి ముందుకు వచ్చినచో వారు కన్నీరు కార్చేవారు. బదర్ యుద్ధములో వారి అల్లుడు కూడ ఖైదిగా వచ్చినప్పుడు అతనికి స్వాతంత్రమును కల్పించుటకు చెల్లించుటకు కావలసిన పరిహారము కూడ వారి వద్ద లేకుండెను. వారి కుమార్తె అనగా హజ్రత్ ఖదీజా (రజి) గారి కుమార్తె తన భర్త విడుదల కొరకు తన వద్ద ధనము లేనందున తన తల్లి చివరి గుర్తుగా ఉన్న ఒక హారమును తన భర్త విడుదల కొరకు మదీనాకు పంపిరి. ఆ హారమును రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రవేశపెట్టగానే వారి దానిని గుర్తుపట్టి కంట తడి పెట్టుకొని అనుచరులతో ఇలా అనిరి. నేను మిమ్ములను ఆజ్ఞాపించలేను, ఎందుకనగా అలా ఆజ్ఞాపించే హక్కు నాకు లేదు. ఈ హారము జైనబ్ వద్ద తన తల్లి జ్ఞాపకార్థం ఉన్నదనే విషయం నాకు తెలుసు. ఒక కుమార్తె వద్ద తన తల్లి చివరి గుర్తును కూడ లేకుండా చేయడం భావ్యము కాదని నేను సిఫారిస్సు చేయుచున్నాననిరి. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్! మాకు ఇంత కన్న గొప్ప ఆనందము మరొకటి ఏముండును?. వారు ఆ హారమును హజ్రత్ జైనబ్కు (రజి) తిరిగి పంపించిరి. (అస్సీరతుల్ హల్బియ్యాహ్ సంపుటి 2, పుట 215)

హజ్రత్ ఖదీజా (రజి) త్యాగము వారి మనస్సును ఎంతో ప్రభావితం చేసినందున ఇతర సతీమణుల ముందు తరుచుగా వారి సత్కార్యములను గూర్చియే చర్చించేవారు. ఒకరోజు హజ్రత్ ఆయిషా (రజి) ముందు హజ్రత్ ఖదీజా (రజి) ఒక సత్కార్యమును ప్రస్తావించగా హజ్రత్ ఆయిషా (రజి) అలకతో ఆ వృద్ధురాలి ప్రస్తావన వదిలివేయుము. అల్లాహ్ ఆమె కంటే యువతులైన, అందమైన స్త్రీలను మీకు ప్రసాదించెనని అనిరి. ఈ విషయము విని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దు:ఖములో మునిగి ఇట్లనిరి. ఆయిషా! ఖదీజా (రజి) నాకు ఎంత గొప్ప సేవలు చేసినదో నీకేమి తెలుసు అని సమాధానమిచ్చిరి.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 09 AUG 2018 Issue No. 32

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు.

**“ నబీయోంక సర్దార్ ” పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.**

## అల్లాహ్‌పై నమ్మకము:-

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అల్లాహ్‌పై పూర్తి నమ్మకము ఉండేది. ఒకవ్యక్తి హుజూర్ (స) ఒంటరిగా ఒక చెట్టు క్రింద సేద తీరుచున్న సమయంలో వారిపై ఖడ్గమును పెట్టి ఇప్పుడు నిన్ను నా నుండి ఎవరు కాపాడెదరని ప్రశ్నించెను. ఆ సమయములో హుజూర్ (స) విశ్రాంతి తీసుకొంటున్నందున నిరాయుధులై ఉండిరి. పైగా కదలలేని స్థితిలో ఉన్నా కూడ వారు (స) ఏ మాత్రం తడబడకుండా “ అల్లాహ్” అని సమాధానమిచ్చిరి. ఈ పదము ఎంత నమ్మకముగా, విశ్వాసముతో వెలువడినదనగా ఆ అవిశ్వాసుని హృదయం కూడ హుజూర్ (స) విశ్వసనీయతను, గొప్పతనమును, పరిపూర్ణ నమ్మకమును అంగీకరించక తప్పలేదు. ఫలితము ఆ అవిశ్వాసుని చేతి నుండి ఖడ్గము పడిపోయెను. హుజూర్ (స) ను సంహరించుటకు వచ్చిన వాడు ఇప్పుడు నేరస్తునిగా వారి (స) ముందు నిలబడెను. (ముస్లిం సంపుటి 2, కితాబుల్ ఫజాయిల్)

హుజూర్ (స)నకు అల్లాహ్ పట్ల ఎంతటి వినమ్రత ఉండేనో ఈ సంఘటన ద్వారా మనకు తెలుస్తుంది. ఒకానొక సందర్భములో అనుచరులు ఓ రసూలుల్లాహ్ ! మీరు మీ కర్మల వలన దైవానుగ్రహమును పొందగలరని అన్నప్పుడు “ కాదు, కాదు అల్లాహ్ కరుణ, క్షమాగుణలతోనే దైవానుగ్రహము పొందగలనని ” హుజూర్ (స) సమాధానమిచ్చిరి.

హజ్రత్ అబూహురైర (రజి) ఇట్లు తెల్పిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకరోజు ఇలా తెల్పుచుండగా నేను విన్నాను. ఏ వ్యక్తి కూడ తన కర్మల వలన స్వర్గములో ప్రవేశించలేడు. అప్పుడు నేను ఓ రసూలులాహ్ ! మీరు కూడ మీ కర్మల బలముతో స్వర్గములో ప్రవేశించలేరా ? అని ప్రశ్నించితిని. అందుకు హుజూర్ (స) నేను కూడ నా కర్మల బలముతో స్వర్గములో ప్రవేశించలేను, కాని అల్లాహ్ అనుగ్రహించి, దయచూపి, కరుణించినచో అప్పుడు సాధ్యమగునని సమాధానమిచ్చిరి.

(బుఖారి, కితాబు ర్రికాక్)

మరల హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. సత్కార్యములు చేయుటకు ప్రయత్నించుము. అల్లాహ్ సన్నిధిని పొందు మార్గాలను అన్వేషించుము. మీలో ఎవరు తమ మృత్యును కోరుకోకూడదు. ఎందుకనగా అతడు పుణ్యుడైనచో అతడు జీవించి తన పుణ్యములను అధికము చేసుకొనును, ఒకవేళ అతడు దుష్టుడైనచో తన పాపముల నుండి పాశ్చత్తాప పడుటకు అనుగ్రహము పొందును.

(బుఖారి కితాబుల్ తమన్నా వ కితాబుద్దావత్)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ పై తమకు ఉన్న ప్రేమను కేవలం మాటలలోనే గాకుండా తమ ఆచరణలతో కూడ వ్యక్త పర్చేవారు. అందుకు తగిన ఒక ఉదాహరణను ఇక్కడ ప్రస్తావించడం జరుగుతుంది. ఒకానొక సందర్భములో తొలకరి వర్షపు జల్లులు కురుస్తుండగా హుజూర్ (స) ఆకాశము వైపు చూస్తు ఆ వర్షపు నీటి బొట్టును తమ నాలుకపై తీసుకొని ఇది నా పోషకుని తాజా అనుగ్రహమని తెలుపేవారు. సమావేశాలలో కూర్చున్న సమయములో పాశ్చాత్తాపపు దుఆలు (అస్తగ్‌ఫిరుల్లాహ్........) అధికముగా చేసేవారు. ఇతర సమయాలలో కూడ వారి సమాజము, వారి సంబంధీకులు అల్లాహ్ శిక్షకు గురి కాకుండా అల్లాహ్ క్షమాపణలకు అర్హులు కావలెనని తరచు పశ్చాత్తాప దుఆలు చేసేవారు.

(బుఖారి కితాబుద్దావత్, ముస్లిం కితాబుజ్జిక్ర్ వ ద్దుఆ)

హుజూర్ (స) అనుక్షణం అల్లాహ్ ముందు హాజరగు విషయమును గుర్తు చేసుకునేవారు. వారు నిద్రకు ఉపక్రమించు సమయంలో ఈ విధముగా దుఆ చేసేవారు. **బి ఇస్మిక అల్లాహుమ్మ అమూతు వ అహయా.** అనగా ఓ అల్లాహ్ నేను నీ నామముతోనే మరణించెదను (నిద్రించెదను) నీ నామముతోనే జీవించెదను ( మేల్కొందును). మరల వారు ఉదయం నిద్ర నుండి మేల్కొన్న తరువాత **అల్ హంద్ లిల్లాహిల్లజి అహయానా బఅదా మా అమాతన వ ఇలై హున్నూషూర్.** అనగా సర్వ ప్రశంసలకు అల్లాహ్‌యే అర్హుడు. అతడే మరణించిన (నిద్రించిన) తరువాత మమ్ములను బ్రతికించెను (మేల్కొపెను). తరువాత మేము మా పోషకుని వద్దకే తిరిగి వెళ్ళెదము. (బుఖారి, కితాబుద్దావత్) .

అల్లాహ్ సామీప్యమును పొందాలని ఎంతగా కోరుకునేవారనగా అందుకోసం వారు (స) ఎల్లప్పుడు ఈ దుఆను యాచించేవారు.

**అల్లాహుమ్మ అజ్అల్ ఫి ఖల్బి నూరన్ వఫి బసరి నూరన్ వఫి సమ్ఇ నూరన్ వ అన్ యమీని నూరన్ వ అన్ యుసారి నూరన్ వ ఫౌఖి నూరన్ వ తహతి నూరన్ వ అమామి నూరన్ వ ఖల్ఫి నూరన్ వజ్అల్‌లి నూరన్**

అనగా ఓనా పోషకుడా! నీ కాంతితో నా హృదయమును నింపుము, నీ కాంతితో నా నేత్రములను నింపుము, నా చెవులలో కూడ నీ కాంతిని పూరించుము, నా కుడి, ఎడమలలో కూడ నీ కాంతిని వెలిగించుము. నాపైన, నా క్రింద కూడ నీ కాంతియే ఉండుగాకా! ఓనా పోషకుడా! నా ఉనికి మొత్తమును కాంతిమయం చేయుము. (బుఖారి కితాబుద్దావత్ అన్ ఇబ్నే అబ్బాస్)

(10 వ పేజిలో చదువుము. )

## 124వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz